ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 29, జూలై 2025 | 16 పేజీలు



# పత్తి మధ్య మునగ నాటండి

- రైతులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు


16వ పేజీలో...




# రెడ్ అలర్ట్

## అడుగడుగునా...నిఘా ▪ ప్రారంభం అయిన వారోత్సవాలు

### ఆర్.కొత్తగూడెంలో వెలసిన పోస్టర్లు



చర్ల,జులై28,(ప్రభాతవార్త) : మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నేటి నుండి దండకారణ్యంలో ప్రారంభం అయ్యాయి.మావోయిస్టు పార్టీ నిర్మాతలైన చారు మజుందార్ కన్హైవ్ ఛటర్జీ స్మృతిస్తూ ప్రతి ఏడాది సంస్కరణ వారోత్సవాలు నిర్వహించడం పరిపాటే.ఏడాది కాలంగా పార్టీలో జరిగిన లోటుపాట్లు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు రిక్రూట్ మెంట్ తదితర విషయాలపై సుదీర్ఘ చర్చ జరుగుతుంది. గడిచిన ఏడాదిన్న కాలంలో దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ పై తీవ్ర నిర్బంధం ఉంది.2026 మార్చి 31 కల్లా మావోయిస్టు లేని భారత్ ను చూస్తారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విధంగా ప్రస్తుతం మావోల ఏరివేత జరుగుతుంది.



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

2 లో..



# నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గేదెల సేకరణలో వేగం పెంచాలి**

**ఇందిరా మహిళా డెయిరీపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

ఖమ్మం, జూలై 28, ప్రభాతవార్త

ఇందిరా మహిళా డెయిరీ లో భాగంగా లబ్ధిదారులకు అందించనున్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా

2 లో..

# విద్యను మళ్లీ ప్రారంభించుకోండి



2వ పేజీలో...

**- ఓపెన్ స్కూల్ ద్వారా భవిష్యత్తు నిర్మించుకోండి**

**- అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 28 – ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల కారణంగా పాఠశాల స్థాయిలోనే చదువును మానివేసినవారికి లేదా పదోతరగతి పూర్తయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొనసాగించలేకపోయి నవారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) మళ్లీ చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ వారు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.

## రెడ్.. అలర్ట్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇప్పటికే మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు తోపాటు మావోయిస్టు అగ్రనేతలు వివిధ ఎన్ కౌంటర్లలో మృతిచెందిన సంఘటనల నేపథ్యంలో పార్టీ ఒకింత అలజడి నెలకొంది. వర్షకాలం మావోయిస్టు పార్టీ కి ఎటువంటి ఢోకా ఉండదని భావించిన వారికి అనుకోని విధంగా ఆటంకాలు ఎదురౌతున్నాయి. వర్షాకాలంలో కూడా కూబింగ్ జరగడంతో ఏం చెయ్యాలో అన్న అలొచన వారిలో నెలకొంది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వారోత్సవాలను విజయవంతం చేసేందుకు మావోలు సన్నద్ధం అయ్యారు. ఇప్పటికే వారోత్సవాల విజయవంతానికి విశృత ప్రచారం నిర్వహించారు. దండకారణ్యంలో రహస్య ప్రాంతంలో వారోత్సవాలను విజయవంతం చెయ్యడానికి అన్నీ ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. వారోత్సవాల సందర్భంగా అలజడులు జరిగే ఆస్కారం ఉందన్న నిఘా వర్గాల సమాచారం మేరకు మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం ములుగు భూపాలపల్లి జిల్లాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఇప్పటికే అనుమానిత ప్రాంతాలలో గస్తీని ముమ్మరం చేసారు. ప్రధాన రహదారులపై వాహనాల తణికీలు చేపట్టారు. అటవి ప్రాంతాల గ్రామాల నుండి వచ్చే ఆదివాసీలను అరా తీస్తున్నారు. వారోత్సల విజయవంతానికి మావోలు వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టేందుకు భద్రతా బలగాలు నిఘాను కట్టుదిట్టం చేసారు. ఏ క్షణంలో ఏం జరుగుతుంది అన్న అందోళన ఏజన్సీ గ్రామాలలో నెలకొంది. కాగా చర్ల మండలం దానవాయిపేటలో వారోత్సవాలను విజయవంతం చెయ్యాలని మావోయిస్టు వాల్ పొస్టర్లు బ్యానర్లు వెలిసాయి. ఈ నేపథ్యంలో పొలీసులు గస్తీని మరింత ముమ్మరం చేసారు. సిఐ రాజువర్మ నేతృత్వంలో ఎస్.ఐ లు నర్సిరెడ్డి కేశవ్ లు రాత్రి సమయంలో వాహనాల తణికీలు చేపట్టారు.

## నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ ఏర్పాటు, విజయవంత నిర్వహణకు పటిష్ఠ కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల సేకరణ కు పొరుగు రాష్ట్రం సంతలను అధికారులు సందర్శించి గేదెల లభ్యతను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. మొదటి విడతలో 250 గేదెల సేకరణ వెంటనే చేపట్టాలన్నారు. తుని, ఆలమూరు, తణుకు, ఉండి, కంకిపాడు లో గేదెల సేకరణకుగాను బృందాలను పంపాలన్నారు. ఒక్కో బృందంలో 25 మంది లబ్ధిదారులు, 4 గురు అధికారులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ సమీక్ష లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, ఎఫ్డివో లు మంజుల, వెంకన్న, అధికారులు పాల్గొన్నారు.

## విద్యను మళ్లీ ప్రారంభించుకోండి

**(మొదటి పేజీ తరువాయి..)**



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విధానంలో చేరినవారు తమ ఉపాధి మార్గాలను వదులుకోకుండా ఖాళీ సమయాల్లో పాఠ్యాంశాలను అధ్యయనం చేస్తూ, పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రామాణికమైన విద్యార్హతను పొందవచ్చు అని తెలిపారు. రెగ్యులర్ పాఠశాలలలో చదివినవారి సర్టిఫికెట్లతో సమానమైన గుర్తింపు ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కలిగి ఉంటాయి అన్నారు. ఓపెన్ విధానంలో కేవలం ఐదు సబ్జెక్టులతో పదోతరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించవచ్చు అని, ఇంటర్మీడియట్‌ను ఒకే సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశమూ ఉంటుంది అన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఓపెన్ స్కూల్ కేంద్రాల ద్వారా ఉచితంగా అందజేస్తారు అని తెలియజేశారు. ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు 2025 ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండినవారు పదోతరగతికి అర్హులు కాగా, 15 సంవత్సరాలు వయస్సు నిండినవారు, పదోతరగతి ఉత్తీర్ణులైనవారు ఇంటర్మీడియట్‌కు అర్హులు. వయస్సు ధృవీకరణ పత్రంగా టి.సి., రేషన్ కార్డు లేదా సంబంధిత అధికారులిచ్చిన పుట్టినతేదీ ధృవీకరణ పత్రం సరిపోతుంది అని తెలిపారు . అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులు 31 జూలై 2025 లోపు స్వీకరించబడతాయి అన్నారు. అనంతరం 01 ఆగస్టు 2025 నుండి 28 ఆగస్టు 2025 వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. పదోతరగతికి రూ.100, ఇంటర్మీడియట్‌కు రూ.200గా రిజిస్ట్రేషన్ రుసుము నిర్దేశించబడింది. ఆసక్తి గలవారు మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావును సెల్ నెంబర్ 8008403522 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మద్దినేని పాపారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

**యూరియా అమ్మకాలు**

**పక్కాగా ఉండాలి**

**కొరత సృష్టిస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*



సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం జనగాం మండలంలో ని ఓబుల్ కేశవపూర్ లోని పీహెచ్ సి ని కలెక్టర్ సందర్శించి.. ఏఎస్ సీ రిజిస్ట్రేషన్స్, ఎన్ సి డి పోర్టల్ అప్డేట్, చిన్న పిల్లల సీజనల్ వ్యాధులకు సంబందించిన మెడిసిన్స్ నిల్వ లని పరిశీలించారు. అనంతరం వైద్య అధికారులతో మాట్లాడుతూ నార్మల్ డెలివరీస్ ని ప్రోత్సహించాలని, ఓపి సేవలు పెంచాలని, టీబీ ముక్త్ భారత్ లో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్ రే సేవలు అందించాలన్నారు. ఈ డి డి కేసులను ఫాలోప్ చేయలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని, డెంగ్యు కేసులు నివారించాలన్నారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవల న్నారు. అనంతరం పీహెచ్సి ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును సందర్శించి ఇప్పటివరకు జరిగిన యూరియా అమ్మకాల రిజిస్టర్ లను పరిశీలించి అమ్మకాల వివరాలు సవివరంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అనవసరంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో శ్రావణమాసం సందడి భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

*గణపురం జూలై 28 ప్రభాతవార్త*



శ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సందడి వాతావరణం నెలకొంది.. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.



## మహజాతరకు మహర్దశ కలిగే

**నిర్వహన కింద రూ5 కోట్లునిధులు విడుదల**

**సీతక్క కృషితోనె నిధులు మంజూరి చేసిన ప్రభుత్వం**

**గతంలొ ఎన్నడుకూడ ముందస్తు నిధులు రాలే**

*మేడారం ప్రభాతవార్త జూలై 28*



వచ్చే మహజాతరకు (మేంటెన్స్) నిర్వహనకు గాను ప్రభుత్వం రూ 5 కోట్లనిధులను విడుదల చేశారు. సీతక్క ప్రత్యేక శ్రద్ధతీసుకోని సి ఎం దృష్టికి తీసుకెళ్లగా మెంటెన్స్ కింద ఆనిధులను ముందస్తుగా మంజూరిచేసి విడుదల చేసినట్లు ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులకు జాతరలొ గెస్టౌజు లేదు. ప్రస్తుతం ఏదొక భవనంలొ విశ్రాంతి తీసుకుంటున్నారు. అధికారులు ఇబ్బందులు పడుతున్నామని మంత్రిదృష్టికి తీసుకెళ్లారు. ఆశక కు గెస్టౌజునిర్మిస్తున్నారు. నిధులు మంజూరితో వారంలొ భవనం నిర్మించుటకు భూమిపూజను చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా జాతరకు తరలివస్తున్న వేలాదిమంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్, తాగునీరు పనులు చేపట్టనున్నారు. దేవాదాయ శాఖ ద్వారకొన్ని పనులుచేపట్టనున్నట్లు తెలిపారు. ఈ 5 కోట్లనిధులను భక్తులకు కావలసిన పనులకు, కేటాయించి పనులు రెండు, మూడురోజులలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గతంలొ ఎన్నడుకూడ ఏ ప్రభుత్వం మహజాతరకు 5 నెలలముందుగా మేంటెన్స్ కిందనిధులను మంజూరిచేసిన దాఖలాలు లేవంటున్నారు. కాంగ్రేసుప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని చేస్తుందని మంత్రిసీతక్క తెలపడం అదృష్టంగా ఉందంటున్నారు. మహ జాతరకు మహర్దశ కలిగిందని భక్తులతొపాటు మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి, మండలపార్టి అద్యక్షుడు బొల్లుదేవేందర్ ముదిరాజ్, మేడారం మాజి ఎం పి టి సి బత్తినిరాజు ,సాకారసంఘం చైర్మెన్ పులి సంపత్, మాజి సర్పంచు ఇర్ప సునీల్ దొర హర్షంవ్యక్తం చేశారు. ఏ యె శాఖ పనులు చేపట్టేదొ అందరు అప్రమత్తమై భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేయవలసి ఉంటుంది.

# ఆభరణాలు చోరీ

**దమ్మపేట రూరల్ జూలై 28 (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని బాలరాజు గూడెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బాలరాజు గూడెం గ్రామంలో పాయం పవన్ కుమార్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల మధ్య గుర్తుతెలియని వ్యక్తులు బీరువాను పగలగొట్టి బీరువాలో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణాలు దొంగలించడం జరిగిందని ఇట్టి ఆభరణాలు విలువ రూ:2,30,000/-ఉంటుందని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే వెంటనే దమ్మపేట పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్సై సాయి కిషోర్ కి తెలిపారు.

# సింగరేణి ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ

**- సంస్థ సిఎండి, డైరెక్టర్ పాతో నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ**

**- బస్టాండ్ నిర్మాణం, సిఎస్ఆర్ నిధులు, షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణంకు సహకరించండి**

**- ప్రతిపాదనలపై సానుకూల స్పందన లభించింది: ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, జూలై 28 – ప్రభాతవార్త:**





సింగరేణి ఉన్నతాధికారులతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం సంస్థ ప్రధానకార్యాలయం కొత్తగూడెంలో భేటీ అయ్యారు. ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, డైరెక్టర్ (పా) గౌతం పోట్రుతో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చేర్చించారు. సింగరేణి సంస్థ నిర్వహణలో కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్ త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరారు. సిఎస్ఆర్ నిధులు పెద్దమొత్తంలో కేటాయించి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కార్పించాలని, జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం బస్టాండ్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రధాన సింగరేణి వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా అభివృద్ధి చేయాలనీ, వైద్యుల కొరతను నివారించడంతోపాటు నిపుణులైన వైద్యులను నియమించాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారు నివసించే క్వార్టర్లలో సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు లీజులో ఉన్న స్థలాలను కేటాయించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అందేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనప్రకారం వారికి సౌకర్యాలు కల్పించేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సంస్థ ఉన్నతాధికారులతో చేర్చలు జరిపామని ప్రధానంగా సిఎస్ఆర్ నిధులు, నూతన బస్టాండు నిర్మాణం, కూరగాయల మార్కెట్ సమీపంలోని సంస్థ కాంప్లెక్ నిర్మాణం, సంస్థ కార్మికుల సంక్షేయం, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చేర్చించామని, అధికారులు సానుకూలంగా స్పందించారని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాలు టూ టౌన్ పోలీస్ విస్తృత తనిఖీలు

**- ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ ప్రతాప్ సిబ్బంది తనిఖీలు**

**- ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు**

**రుద్రంపూర్, జూలై 28 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ సూచనలతో 2 టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు నేషనల్ హైవే రుద్రంపూర్ పార్క్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. మావోయిస్టు వారోత్సవాలు జూలై 28 సోమవారం నుండి ఆగస్టు 3 వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ బస్సులు తనిఖీలు చేస్తూ బస్సుల్లోని ప్రయాణికులను ఆధార్ కార్డులు చూస్తూ వారు ఎక్కడ నుండి ఎక్కడికి ప్రయాణం చేస్తున్నారు ఎందుకు ప్రయాణం చేస్తున్నారో విచారిస్తూ అనుమానం ఉన్న వ్యక్తులను పూర్తిగా వారి సమాచారాన్ని సేకరించి పంపించడం జరుగుతుంది. టూ టౌన్ సిఐ ప్రతాప్ ప్రతి బస్సును కారు ఆటో లారీలను స్వయంగా దగ్గరుండి తనిఖీలు నిర్వహిస్తూ వారి సమాచారాన్ని సేకరించి సరన పత్రాలు చూపించిన వారిని పంపిస్తూ పలువురికి తగిన సూచనలు చేస్తున్న టూ టౌన్ సీఐ ప్రతాప్. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐలు కిశోర్ కుమార్, ఎం .మనీషా ఏఎస్ఐలు జాన్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బుచ్చి రాములు వీరస్వామి గఫూర్ వజ్జా వెంకటేశ్వర్లు ఓ ఎస్ డి స్పెషల్ పార్టీ టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాలు అప్రమత్తమైన పోలీసులు

**- ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేస్తున్న ఎస్ఐ సోమేశ్వర్**

**ఆళ్లపల్లి జూలై 28 (ప్రభాతవార్త):**




మావోయిస్టుల వారోత్స వాలపై విస్తృతంగా వాహనాలు సోమవారం ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వరరావు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టుల వారోత్స వాలు ఆగస్టు 3 వరకు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో మర్కోడు ఆళ్లపల్లి వివిధ గ్రామాలలో పోలీసులు విస్తృత వాహనాల తనిఖీలు చేపడుతున్నామని అనుమానితులుగా ఎవరైనా కనబడితే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని తగిన పారితోషకం మీకు ఉంటుందని సమాచారం ఇచ్చినటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలంగాణకు సరిహద్దులో ఉన్న ఛత్తీస్గఢ్ మావోయిస్టులు తెలంగాణలోకి వచ్చే అవకాశం ఉండడం వలన ఎవరైనా వారికి సహకరించిన చట్టరీత్యా చర్యలు ఉంటాయని దయచేసి అనుమానితులుగా కనపడినటువంటి వారిని వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బైక్ దొంగకు దేహశుద్ధి

**- పోలీసులకు అప్పగింత**

**సారపాక, జూలై 29, ప్రభాతవార్త:**



ద్విచక్రవాహనాన్ని ఎత్తుకుపోతుండగా దొంగకు స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన సోమవారం మండల పరిధిలోని సారపాక రాజీవ్ నగర్ లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజీవ్నగర్లో పట్టపగలే ఓ దొంగ ఇంటి ముందు ఉన్న ద్విచక్రవాహనం (టీఎస్04ఈహెచ్1497) అపహరించి తీసుకువెళుతుండగా అది గమనించిన స్థానికులు ఆ దొంగను కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చి అప్పగించారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని విద్యార్థికి గాయాలు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలం లోని జానకిపురం గ్రామానికి చెందిన మిట్టపల్లి ప్రజ్ఞా మనోరిట (13) బోనకల్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతుంది స్కూల్ నుంచి సాయంత్రం ఇంటికి వెళుతున్న తరుణంలో జానకిపురం స్కూల్ బస్ దిగి రోడ్డు దాటుతుండగా బోనకల్ క్రాస్ రోడ్ వైపు వేగంగా వెళుతున్న బైక్ ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి 108 సిబ్బంది కోట భానుసహన్ మిడిదొడ్డి మిధున చక్రవర్తి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ద్విచక్ర వాహనం చోరీ

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**

మొండికుంట గ్రామ శివారులో గాదుదుల లింగమల్లు అనే రైతు మెయిన్ రోడ్ ప్రక్కన తన టూ వీలర్ పార్కింగ్ చేసి పొలం లోనికి వెళ్ళినాడు. పనులు ముగించుకొని తిరిగి వచ్చి చూడగా తన వాహనం కనిపించక పోవటంతో చోరీ కి గురైందని తెలుసుకొని స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశాడు. బాధితుడి పిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా

**- డ్రైవర్కి స్వల్ప గాయాలు**



**కరకగూడెం, ప్రభాతవార్త:** ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి ప్రాణాపాయం తప్పిన సంఘటన మండలంలోని బంగారుగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం కరకగూడెం నుండి మణుగూరు వైపు ఫారెస్ట్ అధికారుల చెట్లు తరలిస్తున్నా ట్రాక్టర్ బంగారుగూడెం బ్రిడ్జి సమీపంలో ప్రక్కన వున్నా పంట పొలంలో బోల్తా పడిందే. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన డ్రైవర్ ను అటుగా వెళ్తున్న కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తన వాహనంలో పినపాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.



## ఇసుక లారీలు వల్ల ధ్వంసం అయిన రోడ్లను మరమ్మత్తులు చేయాలి

**-తక్షణమే ఇసుక లారీలను నిలుపుదల చేయాలి**
**-సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
ఇసుక లారీలువల్ల ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయాలని, అధికార ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ఇసుక రీచ్ యజమానులతో లాలూచీ పడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సా రెడ్డి, కారం పుల్లయ్య లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక లారీల వల్ల ధ్వంసం అవుతున్న రోడ్లు మరమ్మత్తులు చేయాలని, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడాలని కోరుతూ భద్రాచలం బ్రిడ్జి సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గంలో దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం



మండలాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల అండ దండలతో నిర్వహిస్తున్న ఇసుకరీచుల కారణంగా నియోజకవర్గంలోని రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయని ఈ సమస్య పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అనేకమార్లు స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. ఇసుక లారీలు వందల సంఖ్యలో ప్రయాణం చేయడం వల్ల రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. తక్షణమే ప్రభుత్వం రోడ్లు మరమ్మత్తులు చేయడం కోసం నిధులు కేటాయించి రోడ్లు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుకరీచుల కారణంగా దెబ్బతింటున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల అధికార ప్రతిపక్ష నాయకులు కళ్ళు తెరవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, అజయ్ కుమార్, భూపేంద్ర, యు. జ్యోతి, బి.కుసుమ, ఎస్.డి.ఫిరోజ్, నకరికంటి నాగరాజు, డి. రాఘవయ్య, కనక శ్రీ, కుంజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చలేక పోతున్న కాంగ్రెస్

**-కరకట్ట పనులు ఎప్పుడు పూర్తవుతుంది**
**-జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిలదీస్తూ, 420 హామీలు అమలు చేయాలని భద్రాచలం పట్టణం పర్యటనకు వచ్చిన పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలోఏర్పాటు చేసిన సమావేశంలో రేగా మాట్లాడుతూ ... భద్రాద్రి ప్రజల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని, గత ప్రభుత్వంలో కేరాయించిన కరకట్ట నిర్మాణ పనుల నిధులు పక్క దారి పట్టాయని, ఇప్పటివరకు కడుతూనే ఉన్నారని, రెడ్డి సత్రం రోడ్లో కరకట్ట రిటైలింగ్ వాలు కూలిపోయి ప్రజలు భయభ్రాంతులకు



గురవుతుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోనే స్థితిలో లేదని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందో 28 నెలల కాలంలో ప్రజలకు చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు కష్టాలు పెరిగాయని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం మండలం పైన గులాబీ జెండా ఎగరాలని, కార్యకర్తలు అందరూ సంసిద్ధంగా ఉండి 420 హామీలు అమలు కొరకు ప్రజలు చైతన్యవంతం చేయాలని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల సీనియర్ నాయకులు పోల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షులు మంది నాగేశ్వరరావు, బాసిబోయిన మోహన్ రావు, దుమ్ముగూడెం మండల నాయకులు రావులపల్లి పృథ్వి, లంక పల్లి విశ్వనాథ్, మహిళా నాయకులు ప్రియాంక తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

బూర్గంపహాడ్, జూలై 29, ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ మండల కేంద్రమైన బూర్గంపాడులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను సోమవారం ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పరిశీలించారు. బూర్గంపా దులోని అంబేద్కర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని వారు పేర్కొన్నారు. ఇందిర మ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎవరైనా ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు




సహాయం తీసుకొని ఇండ్ల నిర్మాణాలను నిర్మిం చుకోవచ్చని వారు అన్నారు. ప్రజా పాలన కొన సాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్ర భుత్వం పేదల పక్షాన పేదలకు అవసరమైన సంక్షేమం, అభివృ ద్ధి పనులను చేపడుతుందని వారు అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ ఈ ప్రభుత్వం దేశానికి దిక్సూ చి గా ఈ ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కైపు వరమ్మ, భజన సతీష్, కేసుపాక మహేష్, బర్ల నాగమణి, ఎస్. కె. ఛోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, జి ప్రవీణ్ కుమా ర్, 228 బూత్ కన్వీనర్ అలవాల దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ నందిపాటి వెంకటేశ్వర్లు, కేసుపాక రాజేష్, తోకల వెంకటరమణ, కళావతి, గొడ్ల వెంకటేశ్వర్లు, మల్లేష్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




మండల పరిధిలోని కే.వీరభద్రాపురంలో ఉన్న ఎంపీపీ స్కూల్, గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు అధికారులు పరిష్కరించాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. కే.వీరభద్రాపురం శాఖ ఆధ్వర్యంలో సీపీయం పార్టీ స్థానిక సమస్యల పట్ల సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ .. గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో టాయిలెట్లు, మంచినీళ్ళు లేవని, తరగతుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, ఒకటే గదిలో విద్యార్థులందరిని పెట్టి విద్యాబోధనలు నేర్పించడం ఎంత వరకు సమంజసం అని ఆయన అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య నెలకొని ఉందని, వెంటనే అదికారులు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్నబాబు, అచ్చిరాజు, బుచ్చిరాజు, రమేష్, అనసూర్య, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ జిల్లా కార్యవర్గంలో సారపాక నాయకులకు చోటు

సారపాక, ప్రభాతవార్త :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా మహాసభలు అశ్వారావుపేటలో జరిగాయి. ఈ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ బాషా ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ మహాసభల్లో నూతన కౌన్సిల్ సభ్యులుగా 79 ఆహ్వానితులుగా 30 మంది ఎన్నుకోగా.. బూర్గంపాడు మండలానికి చెందిన సారపాక మాజీ ఉపసర్పంచ్ పేరాల శ్రీనివాసరావు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా కౌన్సిల్ఆహ్వానితులుగా సబ్కం నాగేశ్వరావు, అలవాల సీతారామరెడ్డి ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.





## భద్రాద్రి రామయ్య దేవస్థానంకు వెండి షటారి బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు స్థానికులు సంకా రామచంద్రమూర్తి, శశిదేవి దంపతులు వెండి షటారిని బహూ కరించారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ షటారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు ఆమె కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా షటారి సమర్పించిన వారికి దర్శన ఏర్పాట్లు గావించారు. కాగా షటారీ 485 గ్రాముల బరువు ఉందని, రూ.60వేలు విలువ ఉంటుందని తెలియజేశారు.

## మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో హై అలెర్ట్

**-విస్తృతంగా తనిఖీలు చేపట్టిన సీఐ నాగరాజు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మావోయిస్టు అమ రవీరుల వారోత్స వాల నేపథ్యంలో భద్రాచలం పోలీసులు హై అలెర్ట్ అయ్యారు. సోమవారం సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పట్టణ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను ఆరా తీశారు. వారి వద్ద బ్యాగులను తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియా నుంచి మొదలై యూబీ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, చెక్‌పోస్టు మీదుగా నడుచుకుంటూ వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పలు లాడ్జీలను సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాడ్జీలలో ఉంటున్న వారిని ఆరా తీశారు. పలు ప్రధాన కూ డల్లో ద్విచక్ర వాహనాలను, ఆటోలను, భారీ వాహనాలను ఆపి సంబంధిత ధృవ పత్రాలనువాహనాలను తనిఖీ చేశారు. బస్టాండ్ ఏరియాలో పర్యటించి అనుమా నితుల బ్యాగులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో రోడ్లపై వాహనాలను నిలిపిన వారికి, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారికి, హెల్మెట్, సంబంధిత ధృవపత్రాల లేకుండా అజాగ్ర త్తగా వాహనా లను నడుపుతున్న వారిని ఆపి ఫైన్ వేశారు. సీఐ వెంట ఎస్సై శ్యామ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## డీ.ఎడ్ కళాశాలకు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాలతో కౌన్సిలింగ్‌కు హాజరుకండి

భద్రాచలం, ప్రభాతవార్త :
గిరిజన ఉపాధ్యాయ డీ.ఎడ్ కళాశాల భద్రాచలం నందు 50 సీట్ల ప్రవేశాలకు గాను ప్రకటన జారీ చేయగా 940 విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగ వెరిఫికేషన్ కమిటీ నియమించి మెరిట్ జాబితాను తయారుచేసి మెరిట్ లిస్టును విడుదల చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాలో సెలెక్టెడ్ అభ్యర్థులకు ఈ నెల 31న ఉదయం 10 గంటలకు భద్రాచలం డీ.ఎడ్ కళాశాల ప్రాంగణం, చర్ల రోడ్ నందు మొదటి విడత కౌన్సిలింగ్ జరుగునని, సెలెక్ట్ అయిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని తప్పనిసరిగా కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆయన తెలుపుతూ మరిన్ని వివరములకు కళాశాల ప్రిన్సిపాల్ వై.కె.డి.భవాని ఫోన్ నెంబర్లు 9959575539,8639084543 సంప్రదించాలని ఆయన కోరారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణి నిర్ణయం హర్షణీయం

**- కొత్త రేషన్ కార్డుల జారీ సాహసోపేత నిర్ణయం**

**- కొత్త కార్డులు జారీచేస్తే సరిపోదు..లబ్దిదారులకు తక్షణమే బియ్యం కేటాయించాలి**

**- ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల నిత్యావసరాలు అందించాలి**

**- నియోజకవర్గంలో 4500 కొత్తరేషన్ కార్డులు అందిస్తున్నాం**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:

ఎన్నికల హామీ మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నం బియ్యం పంపిణి పథకం అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, సన్నబియ్యం నాణ్యతను మరింత పెంచి పెదలు కడుపునిండా తిండి తినేలా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు సంబందించిన లబ్దిదారులకు వారికి మంజూరైన తెల్ల రేషన్ కార్డులకు సోమవారం వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, కొత్త రేషన్ కార్డుల జారీతో చేతులు దులుపుకుంటే సరిపోదని, తక్షణమే బియ్యం కేటాయింపు జరగాలన్నారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిత్యావసరాల పంపిణి చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 8000మంది కుటుంబ సభ్యుల చేర్పింపుతో 4500 కొత్త రేషన్ కార్డులు లబ్దిదారులకు అందిస్తున్నామని, ఇప్పటివరకు పాత రేషన్ కార్డుల్లో 8000 మంది చేర్పింపు జారింది తెలిపారు. కార్డుల ప్రక్రియ నిత్య ప్రక్రియలా కొనసాగేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన ప్రతి పెద్దకుంటుంబాని అందేలా చొరవతీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, చుంచుపల్లి, డిఎస్ఓ రుక్మిణి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్లు రామకృష్ణ, ప్రసాద్, శిరీష, ఎంపిడివోలు శుభాసీని, భారతి, అంకుబాబు, హన్మంతరావు,ఎస్ కె సాబీర్ పాషా, దస్రు, కుమారి హన్మంతరావు, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మిపతి, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, పొలమూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, చింతలపూడి శేఖర్, ధర్మారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల 4 నెలల వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలి

కొత్తగూడెం టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గత 4నెలల పెండింగ్ ఉన్న జీతాలు బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్( సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఓ గారు ధర్నా దగ్గరికి వచ్చి వినతిపత్రం తీసుకోవడం జరిగిందని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్తున్నారు నా పరిధిలో ఉన్న సమస్యలు బియ్యం సమస్య ఇతర ఇతర సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షులు జి పద్మ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ... గత 4 నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు లేవు బిల్లులు లేవు కోడిగుడ్ల బిల్లులు లేవు ఎలా వంటలు చేస్తారనీ ప్రభుత్వం ప్రశ్నించారు మధ్యాహ్న భోజన కార్మికులు పెట్టుబడి పెట్టిన బిల్లులను ..ఈ కుబేర్ అని ళీగివీ అని ఫ్రీజింగ్ లో ఉన్నాయని నెలల తరబడి పెండింగ్ లో పెడుతూ మధ్యాహ్న భోజన కార్మికులను అప్పుల పాలు చేస్తుంది ఈ ప్రభుత్వమని అన్నారు. కొత్త మెనూ తీసుకొచ్చి కొత్త మెనూ ప్రకారం మెనూ ఛార్జీలు పెంచకుండా రోజుకు మూడు కూరలు ఎలా పెడతారని అన్నారు . గ్యాస్ ఇవ్వకుండా గ్యాస్ ల మీదనే వంట చేయాలి అనడం సరైనది కాదని అన్నారు. ప్రతి స్కూలుకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని కోడిగుడ్లను ప్రభుత్వం సరఫరా చేయాలని ప్రతి నెల గ్రీన్ ఛానల్ గా వేతనాలు బిల్లులు చెల్లించాలని ఈ ప్రభుత్వం ఇస్తానన్న పదివేల రూపాయలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ ప్రమాద బీమ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి ఎస్ డి సుల్తానా జిల్లా అధ్యక్ష సహాయ కార్యదర్శిలు రామలక్ష్మి వెంకట నరసమ్మ శివ కుమారి రాణి అరుణ నిరుష అను సూర్య నజ్మా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడిస్తాం

**- విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లించకపోతే ఊరుకునేది లేదు**

**- కలెక్టరేట్ ఎదుట ధర్నా**



కొత్తగూడెం టౌన్, జూలై 28 - ప్రభాతవార్త:

భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు విడుదల చేయాలని, పలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చలో కలెక్టరేట్ నిర్వహించారు. తొలుత కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలో మూతపడుతున్నాయని, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, 5 నెలల కాలంలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు విడుదల చేయాలని, రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలని, రాష్ట్ర యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన పథక పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోనున్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, కేళోత్ సాయికుమార్, మాలోత్ శాంత్ కుమార్, గుగులోత్ సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, సిహెచ్ రామచరణ్, గుగులోత్ శివ వర్మ, దేవేందర్, వీరేష్, దినేష్, దిలీప్, జవహార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50 శాతం రెగ్యులర్ ఉద్యోగుల ద్వారా జరగాలని

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం**

కొత్తగూడెం, జూలై 28 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జె.వి.ఆర్.ఓ.సిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఏబీకేఎంఎస్- బీఎంఎస్ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ ఉప్పు శ్యామ్ సుందర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి, వేతన బోర్డు సభ్యుడు పి. మాధవ నాయక్, ఎస్‌సీఎంఎకేఎస్ ముఖ్య సంఘటన కార్యదర్శి, స్టాండర్డైజేషన్ కమిటీ మెంబర్ టీ.ఎస్. పవన్ కుమార్, ఎస్‌సీఎంకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు రామ్ సింగ్ పాల్గొని కార్యకర్తలకు ప్రేరణనిచ్చారు.ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ – సింగరేణి బొగ్గు ఉత్పత్తిలోనే కాదు, విద్యుత్ ఉత్పత్తిలోనూ కీలకపాత్ర పోషిస్తున్నదని, దేశ అభివృద్ధికి విద్యుత్ అత్యవసరం కాగా, విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధాన ఇంధనంగా ఉందని పేర్కొన్నారు. అయితే ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ, యాజమాన్యాలు తప్పుడు విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతూ ఉండడం, రిటైర్డ్ ఉద్యోగుల స్థానాల్లో కొత్త నియామకాలు జరగకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రస్తుతం దేశంలో బొగ్గు ఉత్పత్తిలోసింగరేణి వాటా – 10 శాతం ,కోల్ ఇండియా వాటా – 75 శాతం. ఈ ఉత్పత్తిలోసింగరేణిలో 70శాతం ,కోల్ ఇండియాలో 80 శాతం ఉత్పత్తి కాంట్రాక్ట్ కార్మికుల ద్వారా జరుగుతోంది.గతంలో సింగరేణిలో 1.3 లక్షల మంది ఉద్యోగులతో 25–30 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగితే, ప్రస్తుతం కేవలం 39,000 మంది ఉద్యోగులతోనే 70 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరుగుతోందన్నారు. అదే విధంగా కోల్ ఇండియాలో ఒకప్పుడు 6.5 లక్షల ఉద్యోగులతో 450 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగితే, ఇప్పుడు 2 లక్షల ఉద్యోగులతో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతోంది.విచారకరం ఏమిటంటే – ఉత్పత్తి పెరుగుతున్నా, ఉద్యోగులు తగ్గుతున్నారు!పర్మనెంట్ ఉద్యోగాలకు అవకాశాలు తగ్గిస్తూ, తక్కువ వేతనాలు, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారు. వారికి హెచ్‌పీసీ వేతనాలు, సురక్షిత పరికరాలు, వైద్య సదుపాయాలు, క్వార్టర్లు లాంటి మౌలిక హక్కులు లేవు. తెలంగాణలో గత 12 సంవత్సరాలుగా కనీస వేతన సవరణ జరగలేదు. హెచ్‌పీసీ వేతనాలు అమలు కావడం లేదు.ఈ నేపథ్యంలో అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్య పరిరక్షణ కోసం జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు ప్రజా అవగాహనతో ఉద్యమాల పిలుపు నిచ్చిందన్నారు. ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబికెఎంఎస్‌బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, కార్యదర్శి విత్తనాల నాగప్రసాద్, కార్పొరేట్ కార్యదర్శి ఉట్ల గణేష్, సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగూడెం కేంద్ర ఉపాధ్యక్షులు సంగం చందర్, ఉపాధ్యక్షులు రాజమౌళి, ఏబీకేఎంఎస్ నాయకులు డి. రవి, డి.వేంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, జూలై 28 – ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు,కులాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జగన్నాథపురం పంచాయతీ కార్యాలయంలో పిసా గ్రామసభ నిర్వహించారు. జగన్నాథపురం గ్రామంలోని తి1 లిక్కర్ షాపు కాల పరిమితి ఆగస్టులో ముగుస్తుండగా 202526 సంవత్సరమునకు తిరిగి లిక్కర్ షాప్ ఏర్పాటు చేయుటకు పిసాగ్రామసభ ఏర్పాటు చేసి ఈ నెల 31వ తేదీకి తిరిగి వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సై శ్రీమతి సరిత, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పెసా కమిటీ సభ్యులు బానోతు కుమార్, ధర్మ సోత్ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ధర్మ సోత్ సేవియా, బాబురావు, వెంకటేష్, బిచ్చ, బానోతు బాలాజీ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.




# చుంచుపల్లి తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

**చుంచుపల్లి, జూలై 28 – ప్రభాతవార్త:**





చుంచుపల్లి తండాలో ఘనంగా గిరిజన లంబాడిల తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. గోధుమలను నానబెట్టి తొమ్మిది రోజులు బుట్టలో సహజ సిద్ధ స్వచ్ఛమైన పశువుల ఎరువుతో నింపిన బుట్టల లో గోధుమ నారును వేసి పవిత్రంగా వాగు నీళ్లను తీసుకువచ్చి ప్రతి రోజు రెండు పూటలా పెళ్ళికాని అమ్మాయిలు నీళ్లను పోసి తొమ్మిది రోజులపాటు లంబాడీల సంప్రదాయ బద్ధంగా పూజలు లయ బద్ధంగానృత్యం చేస్తూ ఎంతో ప్రేమతో ప్రకృతిని ఆరాధిస్తూ తీసివేడుకలను నిర్వహిస్తారు 9వ రోజు అనగా ఈరోజు తీసిన పందిరి పైనుంచి దింపి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మాయిలు వారి అన్నదమ్ములు పెద్దల తలపాగలలో తీజ్ ను ఉంచుతారు అనంతరం జీజ్ బుట్టలు తెచ్చిన సోదరీల కాళ్ళను కడిగి సోదరుడు ఆశీర్వాదం తీసుకుంటారు అనంతరం డబ్బు వాయిద్యాల నో కొడుతూ నృత్యాలు చేసుకుంటూ దగ్గరలోని వాగులో నిమర్జనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లక్ష్మీబాయి, న్యాయవాది ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, చుంచుపల్లి మాజీ సర్పంచ్ మలోత్ ధనలక్ష్మి, రాజా, హీరోలాల్, జయరాం, జమ్మి బాయి, శారద తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం 1వ టౌన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు

**కొత్తగూడెం క్రైం, జూలై 28 – ప్రభాతవార్త:**



మావోయిస్టు వారోత్సవల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డి ఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచన మేరకు కొత్తగూడెం 1 వ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో విధుల్లో భాగంగా కొత్తగూడెం బస్ స్టాండ్ లో, లాడ్జి లో, వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటూ ఏ వారి మీద అనుమానాలు వున్నా, గుంపులు గుంపులు గా జనాలు వున్నా వెంటనే 100 కి ఫోన్ చేయగలరు, అదే విధంగా పిర్యాదు చేసిన వారి సమాచారం గుప్తంగా ఉంటుందని తెలిపారు.

# టూటౌన్ పరిధిలో విస్తృత తనిఖీలు

**కొత్తగూడెం క్రైం, జూలై 28 – ప్రభాతవార్త:**



నక్సలైట్ల వారోత్సవాలు సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ ప్రతాప్, ఎస్సైలు, స్పెసల్ పార్టీ సిబ్బందితో కలిసి వాహనాలు, అనుమానితులను తనిఖీలు చేరశారు. చంద్రుకుంట క్రాస్‌రోడ్‌తో పాటు రుద్రంపూర్ ప్రగతివనం వద్ద వాణాలు తనిఖీ చేసి సరైన పత్రాలు పరిశీలించారు. అనుమానితుల బ్యాగులను చెక్ చేశారు.

# డీఈవోకు ఘన సన్మానం

**కొత్తగూడెం టౌన్, జూలై 28 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం మండల స్థాయి టీచర్ సెంటర్ క్లాస్ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి " వెంకటేశ్వర చారి తరగతులను పరిశీలించారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి వలె నూతన విద్యాపర అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకునే ప్రయత్నం కొనసాగించాలని కోరారు. టీచింగ్ సెంటర్ తరగతుల మూలంగా అనేక నూతన విద్యా అంశాలను నేర్చుకోవచ్చని తెలిపారు. ఇలాంటి విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిఇఓ వెంకటేశ్వర చారి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న దృష్ట్యా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నేడు డీఇఓను ఘనంగా సన్మానించారు. ఉద్యోగంలో చేరిన ప్రతివారికి ఉద్యోగ విరమణ సర్వసాధారణనీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా చారి గారు ప్రతి విద్యాకార్యక్రమాన్ని నిర్వహించే ప్రయత్నం చేశారని, తప్పనిసరి పరిస్థితుల్లో డీఇవో గా చేరి తన విధులను నిర్వహించే ప్రయత్నం చేశారని మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పేర్కొన్నారు. అన్ని రంగాలను ప్రభావితం చేసేదే విద్యారంగనీ, కావున విద్యారంగంలో విధులు నిర్వర్తించే ప్రతి వారు విలువలు గల విద్యా వ్యాప్తికై కృషి చేయాలన్నారు. విద్యార్థుల సంక్షేమం నిమిత్తం అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ తరగతుల్లో మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, స్కూలు కాంప్లెక్స్ హెచ్‌ఎం లు, సిఆర్పిలు, రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజనులకు దుస్తులు, నిత్యావసరాలు అందజేత

**పాల్వంచ టౌన్, జూలై 28 – ప్రభాతవార్త:**



స్థానిక పేటచెరువు అవతల ఉన్న ఒక గ్రామం పేరు ధర్మాజీ గూడెం ఆ గ్రామంలో 60 కుటుంబాలు ఉన్నవి, కానీ అక్కడికి వెళ్లడానికి సరి అయిన రహదారి కూడా లేదు ఆ ఊరికి కరెంట్ లేదు, మంచినీళ్ల సౌకర్యం లేదు, కనీసం ప్రాథమిక స్కూలు కూడా లేదు చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారు, ఆ గ్రామానికి సంబంధించిన సిద్దు అనే యువకుడు నారాయణ సేవా సమితి కమిటీ వారికి కలిసి ఆ ఊరి బాధలు తెలియజేశారు మీరు ఏమైనా హెల్ప్ చేయండి పెద్దవాళ్ళకి, చిన్న పిల్లవాళ్ళకి, కనీసం కట్టుకోవడానికి సరైన వస్త్రములు కూడా లేవు. స్కూల్ కి వెళ్లడానికి బుక్స్ నోట్స్ లు కూడా లేవు అని తెలియపరచగా 60 కుటుంబాలకు సరిపోను చిన్నవాళ్ళకి పెద్దవాళ్ళకి అందరికీ వస్త్రములు ఇచ్చాము అలానే ఒక్కొక్క కుటుంబానికి 5 కిలోల బియ్యం మంచి నూనె ప్యాకెట్ ఉల్లిపాయలు పసుపు కారం, ఉప్పు ఇచ్చాము, అలానే వంటకి కావలసిన వంట పాత్రలు కూడా ఇచ్చాము కానీ ఇలాంటి ఏరియాలలో కనీసం ప్రాథమిక పాఠశాల ఉన్నా కూడా బాగుంటుంది ఈ దిశగా గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు గారు పరిశీలించాలని కోరుచున్నాము, అలానే డైనమిక్ కలెక్టర్ గారు కూడా ఈ విషయంలో కొంచెం చొరవ తీసుకోవాలని చెప్పి తెలియపరుస్తున్నాము ఈ ఊరి పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఎక్కడో అడవిలో సరైన రహదారి లేని మార్గంలో మూడు కిలోమీటర్లు వెళ్లాలి మరియు ఈ కార్యక్రమంలో నారాయణ సేవ సమితి అధ్యక్షులు మాలే రాజేష్, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, నారాయణ సేవా సమితి సభ్యులు, వసుంధర రామ, కొప్పరపు నగేష్, గుండా రజనీకాంత్, బచ్చు శ్రీనివాస్, సతీష్, పాల్గొన్నారు.

# పంచాయతీ ఓటర్ల జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలి

**పాల్వంచ టౌన్, జూలై 28 – ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఓటర్ జాబితా నుండి పాత్ వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి నాగలక్ష్మి (జెడ్పిసీఈవో) సూచించారు. ఈరోజు ఎంపీడీవో విజయభాస్కర రెడ్డితో కలిసి కేశవాపురం, బసవతారక కాలనీ గ్రామపంచాయతీల నందు తయారుచేసిన ఓటర్ జాబితాను పరిశీలించడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితాను జాగ్రత్తగా ఎటువంటి తప్పులు లేకుండా తయారు చేయాలని తెలిపారు. అనంతరం నర్సరీ లను పరిశీలించి మొక్కలను వారం రోజులలో నాటాలని, చిన్న మొక్కలు టాల్ ప్లాంట్ కన్వెన్షన్ కు ఉంచుకోవాలని సూచించారు. కమ్యూనిటీ ప్లాంటేషన్, కమ్యూనిటీ సోక్ పిట్ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్ ఒక విష సంస్కృతి

**- యువత విద్యార్థులు స్వచ్ఛమైన స్నేహభావంతో అడుగేయాలి**

**- యాంటీ ర్యాగింగ్‌పై న్యాయ చైతన్య సదస్సులో జడ్జి ప్రశాంతి**

మధిర జూలై 28 ప్రభాతవార్త :

ర్యాగింగ్ అనే విష సంస్క ృతిని విడనాడాలని, గ్లోబలైజేషన్ విద్యా విధానంలో వస్తున్న మార్పులు సద్వినియోగం చేసుకొని యువత తమ ఉజ్వల భవిష్యత్తు కై అడిగేయాలని, మధిర సీనియర్ సివిల్ జడ్జి ఎన్.ప్రశాంతి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మధిర మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీనిధి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో మండల లీగల్ సర్వీస్ సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి యన్. ప్రశాంతి మాట్లాడుతూ, కళాశాలలో యూనివర్సిటీలలో ఒకప్పుడు కొత్తగా చేరిన విద్యార్థులను వారిలో భయాన్ని రూపుమాపేందుకు సీనియర్లు పరిచయ వేదికలు ఏర్పాటు చేసి సత్సంబంధాల నెలకొల్పేవారని కానీ ప్రస్తుతం ఈ పరంపర కొత్త పుంతలు తొక్కి ర్యాగింగ్ అనే విష సంస్క ృతికి బీజం వేస్తోందని జడ్జి ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న సాంకేతికత శృతిమించి ర్యాగింగ్ చేస్తు జూనియర్స్ ని అవమానకరంగా మాట్లాడటం, బెదిరించడం, శారీరక హింసకు గురిచేసి గాయపరచడం, ఆత్మహత్యలకు ప్రేరేపించే విధంగా కొంతమంది వ్యవహరించే తీరు విద్యార్థి లోకానికి మా ఆయన మచ్చగా మారుతున్నదన్నారు. స్నేహభావంతో సహచర విద్యార్థులను పలకరించడం ద్వారా మంచి నడవడి కలిగిన యువతకు ఉద్యోగ భవిష్యత్తును అందించవచ్చునని ఇలాంటి స్ఫూర్తిదాయకమైన విధానాన్ని జూనియర్ల పట్ల



సీనియర్లు వ్యవహరించాలని జడ్జి కోరారు. ర్యాగింగ్ తో విచ్చలవిడిగా వ్యవహరించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష జరిమానావిధించబడుతుందన్నారు. పోలీస్ కేసుల్లో నమోదు కావడం వలన విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలుగుతుందని పరీక్షంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 1997 నుండి యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. యాజమాన్యం, తల్లిదండ్రులు యూనివర్సిటీ నిబంధన ప్రకారం సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని,.ప్రతి కళాశాల యాజమాన్యం కళాశాలలో ర్యాగింగ్ అవగాహన బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మధిర పరిసర ప్రాంతాల్లో యువత ఎక్కువగా గంజాయికి అలవాటు పడి మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఈ విషయమై తల్లిదండ్రులతోపాటు బాధ్యులైన సమాజంలో ప్రతి ఒక్కరూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు బాధ్యతాయుతమైన పాత్ర నిర్వహించాలని జడ్జి కోరారు. ఈ సదస్సులో బార్ కౌన్సిల్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ టి.రమేష్, బుచ్చిబాబు, హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు, కోట అంజయ్య, సుజాత, కోర్టు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం - భూమిపూజ

బోనకల్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, బోనకల్ గ్రామం లోని సూర తండాలో లబ్ధిదారురాలు గుగులోత్ పార్వతి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి తదితర పార్టీ నాయకులు పాల్గొని భూమిపూజ నిర్వహించారు... కిషోర్ కుమార్.దుర్గారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం తెలంగాణలోని నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం శరవేగంగా ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన



కార్యదర్శి గుగులోతు వేణు, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా బద్రునాయక్, మండల యూత్ అధ్యక్షులు కుమార్, బోనకల్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, చిరునోముల గ్రామ శాఖ అధ్యక్షులు నరసయ్య శాస్త్రి, చిరునోముల మాజీ సర్పంచ్ రవి, సేవాదళ్ మండల అధ్యక్షులు సురేష్, వెంకటేశ్వర్లు, బిపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**- ప్రతిరోజు గృహ సందర్శనలు చేయాలి...**

**- పరిశుభ్రతపై విస్తృత ప్రచారం చేయాలి...**

**- జ్వరం కేసులు ఎక్కువైతే శిబిరాలు ఏర్పాటు చేయాలి...**

చింతకాని ప్రభాతవార్త :

జూలై 28రోజు కురుస్తున్న వర్షాలకు పల్లెల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇట్టి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వారికి క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని పి ఎస్ సి వైద్యులు డాక్టర్ ఎండి అల్తఫ్ తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడరు ఈ సందర్భంగా డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ వైద్య అధికారులు సమయపాలన పాటించాలని ఆయన తెలిపారు ప్రతిరోజు డోర్ టు డోర్ గృహ సందర్శనలు చేసి ప్రజలు ఆరోగ్య స్థితిలను అడిగి తెలుసుకోవాలన్నారు ఒకవేళ జ్వరం కేసులు వస్తే వారి పేర్లు నమోదు చేసుకొని వారికి డెంగ్యూ ,ఆర్ డి టి పరీక్ష నిర్వహించాలని ఒకవేళ



పాజిటివ్ వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని ఆయన సూచించారు .. జ్వరం కేసులు పూర్తి తగ్గేవరకు మూడు నుండి నాలుగు రోజులు వరకు వైద్యులు వాళ్ళని అందుబాటులో ఉండి రోగులను పరిశీలించాలన్నారు ప్రతి ఆశా కార్యకర్తకు 25 కిడ్స్ ఇవ్వటం జరిగిందని ప్రతి జ్వరం కేసుకు ఆశ లెవల్ లోనే డెంగ్యూ ఆర్ డి టి పరీక్షలు నిర్వహించే విధంగా ఉండాలన్నారు ప్రతిరోజు డ్రైడే యాక్టివిటీస్ చేయాలని పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆయన తెలిపారు ఎక్కడైనా ఏదైనా గ్రామంలో నాలుగు నుంచి ఐదు మందికి జ్వరం కేసులు నమోదు అయితే వెంటనే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలని క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ఉండాలని ప్రతి రోజు యాక్టివిటీస్ ని క్లోజ్ మానిటరింగ్ చేయాలనీ ఆయన తెలిపారు పల్లెల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా ,కాచి చల్లార్చిన నీరు త్రాగాలని విస్తృతంగా ప్రచారం ద్వారా వారికి అవగాహన కల్పించాలన్నారు ప్రజలకు ఆరోగ్య విద్య కూడా చేయవలెనని ఆయన సూచించారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై పోలీస్ శాఖ అవగాహన

మధిర జూలై 28 ప్రభాతవార్త :

సైబర్ నేరాలపై మడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సును సోమవారం మధిర పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్ఎం తోట నరసింహారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆర్.ప్రకాష్ రావు, పిసి బి. అశోక్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని, సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్న సైబర్



మోసాలపై విద్యార్థులంతా అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులను ప్రజానీకాన్ని కూడా చైతన్యం చేయాల్సి ఉంటుందన్నారు. మంచి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. బాధ్యతాయుతమైన ప్రవర్తనతో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండి, అవసరమైన సందర్భంలో పోలీసు శాఖ సహకారాన్ని తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అనేక సైబర్ మోసాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిసి చైర్మన్ నాగలక్ష్మి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో మడుపల్లి వెల్లడి**

చింతకాని ప్రభాతవార్త జూలై 28 :



ప్రజా సంక్షేమము, ప్రజా అవసరాలు తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ తెలిపారు మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మడుపల్లి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా అభివృద్ధి, పల్లెల అభివృద్ధి పరిపూర్ణమైన సంక్షేమాన్ని సాధించడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఈ నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి పల్లెలన్నీ అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు అంతే కాకుండా ప్రతి పేదవాడు గూడు లేక ఎంతో అలమటిస్తున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి గూడు కల్పించాలని సంకల్పంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లలను మంజూరు చేయడం జరిగిందన్నారు తురతి గతిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇంద్రమీళ్లను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ పాషా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నారుపోగు కొండలరావు, ఆళ్ల రవీందర్ ,మాజీ ఎంపిటిసి సభ్యులు నారపోగుయాకోబు నాయకులు కాటమనేని పుల్లయ్య తోటకూరి నాగేశ్వరావు బయ్యన వెంకయ్య కొత్తపల్లి బసవయ్య ఆవుల బాబు కాసిమల బాబు జక్కుల వెంకటేశ్వర్లు పోలూరి భవాని తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు విషయంలో మధ్య వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు

**- తాసిల్దార్ సునీత ఎలిజిబెత్**

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి**



ముదిగొండ ప్రభాతవార్త:

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడమైనది. దీనిని ఆసరాగా తీసుకొని అమాయకులైనటువంటి ప్రజలను టార్గెట్గా పెట్టుకొని మాకు రెవెన్యూ ఆఫీసులో తాసిల్దార్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు తెలుసు మీకు రేషన్ కార్డు కావాలి అంటే కొంత ఖర్చవుతుంది అని అమాయక ప్రజల నుండి కొంతమంది మధ్య దళారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు రావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ మండల తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రసన్నకుమార్, కళ్యాణి లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు మీసేవ ద్వారా రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకొని వాటికి సంబంధించిన పేపర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి స్వయంగా వచ్చి ఇస్తే రేషన్ కార్డు వస్తుందని తెలిపారు. మధ్య వ్యక్తుల మాటలు నమ్మి ఆర్థికంగా ఎవరు ఇబ్బందులకు గురి కావద్దని తాసిల్దార్ సూచించారు. మధ్యవర్తుల సాంప్రదాయాన్ని పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పూర్తిగా పారదర్శకంగా అందేలా చేసేందుకే అధికారులు ఉన్నారని తెలిపారు. మండల ప్రజలు ఎటువంటి సందేహాలు ఉన్న నేరుగా తాసిల్దారుని తమ కార్యాలయంలో కలవచ్చని తెలిపారు.

# వనమహోత్సవం లో భాగంగా 204 మొక్కలను నాటిన సీఎండీ బలరాం



**కొత్తగూడెం, జూలై 28 – ప్రభాతవార్త:** వనమహోత్సవం కార్యక్రమము లో భాగముగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ఇల్లందు బంగ్లాస్ నందు నూతనంగా నిర్మించిన ఎంఎ టైప్ నివాస గృహ సముదాయ ప్రాంగణంలో సోమవారం నాడు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సీఎండీ మాట్లాడుతూ... వన మహోత్సవం లో భాగముగా మరియు సింగరేణిలో కూడా మనం పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రతీ అడుగు పచ్చదనం అనే నినాదం తో సమీప గ్రామాలలో, మైన్లు, డిపార్ట్మెంట్లలో అలాగే ఓబి డంప్ లలో మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యం పాటిస్తున్నామని అన్నారు.. సమాజంలోని ప్రతీ ఒక్కరికీ ఈ మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వాములను చేయడం వలన పర్యావరణంపై అవగాహన పెరిగి భావి తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. మొదటి నుండి కూడా మన సంస్థ పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ చూపి మొక్కలు నాటడం వల్ల అడవులను పెంచే కార్యక్రమంలో సింగరేణి సంస్థ కృషి మరువలేనిది అన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటి 15,231 హెక్టార్ల ప్రాంతంలో 5.47 కోట్ల మొక్కలు నాటడం అలాగే సమీప గ్రామస్తులకు 2.29 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది అని తెలియజేశారు. ఈ సంవత్సరం సింగరేణి సంస్థ 675 హెక్టార్లలో 40.00 లక్షల మొక్కలను పెంచాలనే లక్ష్యం తో సింగరేణి సంస్థ వ్యాప్తముగా గనులలో, ఓబి డంప్ లలో మొక్కలను నాటుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగముగా సింగరేణి సీఎండీ ఒక్కరే కొత్తగూడెం ఇల్లందు బంగ్లాస్ నందు నూతనంగా నిర్మించిన ఎంఎ టైప్ నివాస గృహ సముదాయ ప్రాంగణం ప్రాంగణం లో 204 వివిధ రకాల పండ్ల మొక్కలైన సీతా ఫలం, వాటర్ ఆపిల్, నేరేడు, సపోటా, రామ సీతాఫలం మొక్కలను నాటారు. ఈ రోజు నాటిన మొక్కలతో కలిపి మొత్తం సీఎండీ స్వయంగా సింగరేణి వ్యాప్తముగా మొత్తం 19,804 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ( ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(ఎన్విరాన్మెంట్) బి.సైదులు, జిఎం(ఎస్టేట్స్) ఎన్.రాధా కృష్ణ, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(స్టోర్స్) పి.ఎలిషా, జిఎం(ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాస రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర్, అధికారులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# బేతుపల్లి చెరువు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

## -ఎన్టీఆర్ కెనాల్ ద్వారాఏం సూర్ లోని 46 చెరువులకు చేరుకోనున్న నీరు

**సత్తుపల్లి జూలై 28 ప్రభాతవార్త :** సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు నీటిని ఏంసూరు మండల రైతాంగానికి నీటి పార్ధుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. నీటాదారం లేని ఎంసూరు మండల రైతాంగానికి పంటల పండాలంటే వర్షపు నీరే దిక్కు. అలాంటి ఈ మండలానికి సాగునీరు అందించాలని నాడు, నేటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బేతుపల్లి చెరువు నుండి ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలవ రూపేనా సాగునీరా అందించాలని రూపకల్ప చేశారు. మంత్రి తుమ్మల కృషి సంకల్పం ఫలితంగా ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలవ ద్వారా బెతుపల్లి చెరువు నుండి నేడు విడుదల చేసిన నీరు ఏంసూరు మండల రైతాంగానికి మూడు రోజుల్లో పుష్కలంగా చెరువుల్లోకి నీరు చేరనుంది. ఇటీవల కురిసిన వర్షాలు ప్రభావం మూలంగా బె తుపల్లి చెరువు నీటి సామర్థం 16 అడుగులకు చేరుకోవటంతో ఈరోజు ఎమ్మెల్యే నీటిని విడుదల చేయటం జరిగింది. ఈ కాలువ ద్వారా ఏంసూరు మండలంలోని 48 చెరువులకు సత్తుపల్లి మండలంలోని ఆరు చెరువులకు మొత్తం 54 చెరువులకు ఈ చెరువునీరు వెళ్లనుంది. సకాలంలో రైతాంగానికి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు, ఎన్టీఆర్ కాలువ రూపశిల్పి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఏంసూరు మండల రైతాంగం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ మరియన్నా, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి మండల, పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, గాది చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, సత్తుపల్లి మండలం కిసాన్ అధ్యక్షులు కంచర్ల రమేష్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, సత్తుపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, సత్తుపల్లి మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాకర్లపల్లి ప్రజలు పాల్గొన్నారు.



# కల్వర్టు పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

## -బీఆర్ఎస్ పార్టీ పోరాట ఫలితమే తూరుబాక కల్వర్టు నిర్మాణం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాచలం -చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామసమీపంలో ప్రధాన రహదారిపై కల్వర్టు శిథిలావస్థకు చేరి వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతుండడంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని పోరాటాలు నిర్వహించామని, దాని ఫలితమే కల్వర్టు నిర్మాణ పనులు ప్రభుత్వం ప్రారంభించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. సోమవారం కల్వర్టు నిర్మాణ పనులను ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరిత గతిన చేపట్టి నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతిచెందిన కాశీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దుమ్ముగూడెం సొసైటీలో ఎరువుల కోసం వేచి ఉన్న రైతాంగాన్ని పరామర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు ఎరువుల కొరత లేదని, ఎరువులు పుష్కలంగా లభించేవని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్లనే రైతులు అగచాట్లు పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. రహదారులు అస్తవ్యస్తంగా ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇసుక ర్యాంపులను నిలుపుదల చేసి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మానె రామకృష్ణ, ఎం.డీ.జానిపాషా, బొల్లి వెంకటరావు, కొత్త మల్లేశ్వరరావు, కొత్తూరు సీతారామరావు, దామెర్ల శ్రీనివాసరావు, రావులపల్లి పృథ్వీ, వాగేటి వెంకటేశ్వరరావు, లంకా శివ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలం పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. దుమ్ముగూడెం ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దనల్లబెల్లి, సీతానగరం, తదితర గ్రామాల వద్ద వాహన తనిఖీలను చేపట్టారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే అనుమతించారు. మండలంలో అనుమానాస్పద కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

## భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి ఏఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఏఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ విధులే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏఎస్పీతో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# నేటితో ముగియనున్న నవోదయ ధరఖాస్తుల గడువు



**సారపాక, ప్రభాతవార్త :** 2026 - 2027 సంవత్సరానికై 6వ తరగతి నవోదయ కు దరఖాస్తు చేసుకోవడానికి నేడు ఆఖరి తేదీ కనుక ఇప్పటివరకు నవోదయకు దరఖాస్తు చేయని విద్యార్థినీ, విద్యార్థులు వెంటనే నెట్ సెంటర్లో నవోదయకై దరఖాస్తు చేసుకోవాలని బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ డాక్టర్ .బి .ఎన్ .ఆర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఐదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు సద్వినియోగించుకోవాలని సూచించారు.

# సబ్‌జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి భవాని



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రత్యేక సబ్‌జైలును సోమవారం భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయస్థాన న్యాయమూర్తి బీ.భవాని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... లాయర్‌ను పెట్టుకునేస్థోమత లేని ఖైదీలకు ఉచితంగా లీగల్ ఎయిడ్ లాయర్‌ను నియమిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీలు వండి పెడుతున్న వంటలను రుచి చూశారు. ఆమె వెంట జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ లు , శ్రీనివాస్ రెడ్డి, శ్రీజ
-ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, జూలై 28, ప్రభాత వార్త :** ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,



యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రెరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లభి, జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని, తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# ట్రైబల్ గురుకుల పాఠశాల విద్యార్థినీ తరగతి గదిలోనే అనుమానస్పద మృతి

-విద్యార్థుల మరణాలకు కారణం ప్రభుత్వమే
-ట్రైబల్ విద్యార్థిని మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి
-విద్యార్థి సంఘాల ఆందోళన అరెస్టు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 28, ప్రభాత వార్త:** ట్రైబల్ విద్యార్థి ని మృతి కి కారకులు అయినా వారి పై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం గొల్ల గూడెం లోని ట్రైబల్ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి నీ భూక్యా ప్రతిమ(10)తరగతి గదిలోనే అనుమానస్పద మృతి చెందింది అని ,ఆమె మృతి కి కారకులైనా పాఠశాల వర్డెన్ రమాదేవి నిర్లక్ష్యం వహిస్తున్నా ట్రైబల్ జిల్లా అధికారి విజయలక్ష్మి ప్రిన్సిపాల్ లను తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే కుటుంబం నికి న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ, పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి. వెంకటేష్ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తుడుం ప్రవీణ్ , పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి. గోకినపల్లి మస్తాన్ ,జార్జ్ రెడ్డి పి డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి మందా సురేష్ లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ



సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ. చనిపోయినా విద్యార్థిని కుటుంబానికి 50లక్షల ఎక్స్ గ్రేషియా వారి కుటుంబం లో ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్లాస్ రూమ్ లో స్పృహ తప్పి పడిపోయిన విద్యార్థినీ మృతి పై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సి ఎస్టీ బీసీ సంక్షేమ అధికారులు వసతి గృహల పరివేక్షణ లోపం వాలనే విద్యార్థుల ప్రాణాలు కొలపోతున్నారని, తక్షణమే ఇలాంటి. ఘటన లు మరలా జరగకుండా ప్రభుత్వం స్పందించి బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యుఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు లక్ష్మణ్, ఖమ్మం జిల్లా నాయకులు యశ్వంత్, వినయ్, శ్రీను ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు మనోజ్ శివ, ప్రవీణ్ పి డి ఎస్ యు జిల్లా నాయకులు గాంధీ. అజయ్ లక్ష్మి నారాయణ, ఎస్ఎఫ్ఐ రాజు, శశాంత్ త్రినదు ,మనోజ్, లోకేష్ జార్జ్ రెడ్డి పిడి ఎస్ యు జంపన్న నాయకులు సందీప్, అన్వేష్, నసీర్,తదితరులు పాల్గొన్నారు



# జ్వరం లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

-సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కల్పించాలి
-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కారేపల్లి జూలై 28 ప్రభాతవార్త :** ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం వైద్యులపై ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓ.పి. సేవలు, ఐ.పీ. సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి, ఫీవర్ రిజిస్టర్ లను పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం పై సమగ్రంగా వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని,



ఆరోగ్య కేంద్రం ఆవరణలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఆవరణంలో పిచ్చి మొక్కలు, ముండ్ల చెట్లు తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మలేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సంతృప్తి ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దారు రమేష్, యంపిడివో రాజేందర్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.






## ఫీవర్ సర్వే, డ్రై డే కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

**ఖమ్మం కార్పోరేషన్ జూలై 28 ప్రభుత వార్త**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరోగ్య సంరక్షణ చర్యల భాగంగా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ మెప్మా లతో కలిసి యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫీవర్ సర్వే, డ్రై డే ఆక్టివిటీస్ వంటి డైలీ హెల్త్ యాక్టివిటీస్ గురించి చర్చించారు. ప్రతి రోజు ఫీవర్ సర్వే నిర్వహణ ద్వారా టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలకు శీఘ్రంగా గుర్తించి చికిత్స అందించగలగాలి అని సూచించారు. అలాగే ప్రతి రోజు "డ్రై డే" పాటించడం ద్వారా దోమల పెంపు నివారించి జ్వర వ్యాధుల నివారణ చేయాలనే లక్ష్యంతో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అధికారులు తమ తమ విభాగాల్లో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పౌరులలో ఆరోగ్యవిధానాలపై అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అధ్వానంగా మారిన డ్రైనేజీ సమస్య

-కారేపల్లి లో పారిశుద్ధ్యం పై కలెక్టర్‌కు ఫిర్యాదు
-మూడు రోజుల్లో పరిష్కరించి ఫోటోలు పంపాలి
-ఎంపీడీవోను ఆదేశించిన కలెక్టర్

**కారేపల్లి జులై 28 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరుతూ కారేపల్లి కి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్కు కారేపల్లి లో వినతి పత్రం అందజేశారు డ్రైనేజీలలో. మురికి నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వినతి పత్రంలో తెలిపారు. వాస్తవానికి జిల్లా పరిషత్ పాఠశాల ముందు భాగంలో ఏర్పాటుచేసిన డ్రైనేజీలలో మురికి నీరు వెళ్లకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఇదే పరిస్థితి బస్టాండ్ ఎదురు రహదారి మార్గంలో ఫారెస్ట్ ఆఫీసుకు విరుపక్కల డ్రైనేజీలు పూర్తిగా పూడికతో నిండిపోయాయి. ప్రధాన రహదారికి ఇరువైపుల గలఅనుసంధాన రోడ్ల వద్ద పైపులు వేసి మురుగు కాలువల నుండి నీరు సక్రమంగా వెళ్లేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు పైపులు వేయకపోవడం వలన గత మూడు సంవత్సరాల నుండి మురుగు కాలువల ద్వారా నీరు ప్రవహించకపోవడంతో పారిశుద్ధం లోపించి దోమల బెడద పెరిగిందని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్యను మూడు రోజుల్లో పరిష్కరించి తనకు ఫోటోలు పంపించాలని కలెక్టర్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ను ఆదేశించారు.

## వలస ఆదివాసీ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

**- సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :

ఎన్నో రకాల సమస్యలు వలస ఆదివాసీ గ్రామాల్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని వలస ఆదివాసీ గ్రామం రేగులగండిలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంతర్గతరోడ్లతో పాటు మంచినీటిసమస్యతో గ్రామస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, సోలార్ లైట్లు కూడా పనిచేయడంలేదన్నారు. ఎండాకాలంలో వలస ఆదివాసీలు రాత్రిసమయాల్లో



పిల్లాపాపలతో భయాందోళనలకు గురవుతున్నారన్నారు. తక్షణమే వలస ఆదివాసీ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నైనారపు నాగేశ్వరరావు, గుండి భీమయ్య, కారం భీమయ్య, గంగరాజు, దేవయ్య, రమేష్ పాల్గొన్నారు.

## పశువులు రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలి

**- టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీవీకాలనీలో రోడ్లపై పశువులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన సోమవారం కూనవరం గ్రామపంచాయతీ సెక్రెటరీని కలిసి పశువులవల్ల రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలు అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే అనేకమార్లు పశువులవలన సింగరేణి కార్మికులు ప్రమాదాల భారినపడ్డారని ఎన్నోసార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా



పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా మండలంలోని అధికారులు స్పందించి కార్మికవాడలతో పాటు డ్యూటీలకు వెళ్లే రహదారుల్లో పశువులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :

మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్‌పార్టీ నుంచి సుమారు 30కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆపార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు సోమవారం తెలిపారు. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన కుటుంబాలను పార్టీ కండువా కప్పి రేగా కాంతారావు సాదరంగా వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్డగోలు హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ ఒక్కహామీని కూడా అమలుచేయలేదన్నారు.



బీఆర్ఎస్‌పార్టీలో చేరిన కుటుంబాలకు తన మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఆవుల నర్సింహారావు, అక్కి నర్సింహారావు, ప్రభుదాస్, వేర్పుల సురేష్, వై.వెంకటయ్య పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనతనిఖీలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :

మావోయిస్టు వారోత్సవాలను పురస్కరించుకొని మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు విస్తృత వాహనతనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం స్థానిక హనుమాన్ టెంపుల్ వద్ద మణుగూరు-ఏటూరునాగారం ప్రధానరహదారిపై కార్స్, ద్విచక్రవాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహనపత్రాలతో పాటు వాహనదారులు వాహనాల్లో తరలిస్తున్న సామాగ్రిని క్షున్నంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సై రంజిత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌ఎల్‌యం బృందం పర్యటన

అశ్వాపురం(ప్రభాతవార్త):



అశ్వాపురం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ బృందం వెంకటాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రజలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పంచాయితీ లోని వెంకటాపురం, మామిళ్ళవాయి గ్రామస్తులకు అందుతున్న పథకాల గురించి చర్చించారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎలా ఉంది.పని చేసిన తరువాత 10 రోజుల్లో మస్టర్లు అకౌంట్ లో జమ అవుతున్నాయా,ఉపాధి దొరుకుతుందా,ఇంకా ఏమైనా పని దినాలు పెంచాలా,ఈ పనులు గ్రామస్తులే చేస్తున్నారా లేక ఎవరైనా కాంట్రాక్టర్లు చేస్తున్నారా వంటి



విషయాలు తెలుసుకున్నారు.అలాగే డ్వాక్రా మహిళలకు యన్ ఆర్ ఎల్ యం లైవ్లీ హుడ్స్ మరియు సెర్ప్ ద్వారా అందే రుణాలు లబ్ధి చేకూరుతున్నాయా,పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందా అని తెలుసుకున్నారు.మరియు ఇందిరమ్మ ఇళ్లు ఈ గ్రామ పంచాయతీ కి ఎన్ని మంజూరు అయినవి,అవి ఏ దశలో ఉన్నాయి అని నేరుగా లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.వృద్ధాప్య మరియు వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులను పెన్షన్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇంకా ప్రజల అభివృద్ధికి,పేదరిక నిర్మూలనకు ,గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలు చర్చించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ అధికారులు, ఎంపీడీఓ ముత్యాలరావు, ఎపియం సత్యనారాయణ,ఈసీ విజయ కుమారి,ఎపిఓ సీతారామయ్య, ఆర్ఐ లావణ్య,పంచాయితీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు,కార్యదర్శి ప్రతాప్,సెర్ప్ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.




## విస్తృతంగా వాహన తనిఖీలు

కరకగూడెం, ప్రభాతవార్త:



మావోయిస్టు సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండలంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఇట్టి వాహన తనిఖీలో అనుమానస్పదా వ్యక్తులను గుర్తించి వారి వద్ద ఉన్న లగేజీ బ్యాగ్లు వాహనాలను వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేశారు . ఈ యొక్క తనిఖీలలో కరకగూడెం ఎస్ఐ పివిఎన్ రావ్ స్పెషల్ పార్టీ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

కరకగూడెం, ప్రభాతవార్త:



మావోయిస్టు సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండలంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఇట్టి వాహన తనిఖీలో అనుమానస్పదా వ్యక్తులను గుర్తించి వారి వద్ద ఉన్న లగేజీ బ్యాగ్లు వాహనాలను వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేశారు . ఈ యొక్క తనిఖీలలో కరకగూడెం ఎస్ఐ పివిఎన్ రావ్ స్పెషల్ పార్టీ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతను మరవొద్దు

అశ్వాపురం(ప్రభాతవార్త):



మండలంలోని కొన్ని గ్రామాల్లో వ్యవసాయ పొలాలు దగ్గరగా వున్న చోట దమ్ము చక్రాలు తగిలించుకొని ట్రాక్టర్లు బిటి రోడ్లపై, సీసీ రోడ్లపై నడుస్తున్నాయి.మన గ్రామంలోని రహదారులను మనమే జాగ్రత్త చేసుకుందాం.వాటిని ధ్వంసం చేయొద్దు అవి మన సొత్తు,వాటిని కాపాడుకునే బాధ్యత కూడా మనది.బాధ్యత మరవకండి.అని కొంతమంది అభ్యుదయ వాదులు చెపుతున్నా చెవిన పెట్టట్లేదు.మండల పరిషత్ వారు జోక్యం చేసుకొని గ్రామ కార్యదర్శుల ద్వారా ట్రాక్టర్ యజమానుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్లను ధ్వంసం కాకుండా చూడగలరని పలువురు కోరుతున్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గంలో ఇల్లందువాసులకు చోటు

ఇల్లందు అర్బన్ జులై 26, ప్రభాతవార్త :







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జిల్లా కౌన్సిల్ కార్యవర్గంలో ఇల్లందు నుంచి ముగ్గురికి అవకాశం దొరికింది. ఇల్లందు నుండి కే సారయ్య, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులుగా, బాస శ్రీనివాస్, ఎండి నజీర్ అహ్మద్, బొప్పిశెట్టి సత్యనారాయణ, మహిళా విభాగాన్ని కమటం చంద్రకళ, యువజన విభాగంలో ఉమాగాని హరీష్ గౌడ్, న్యాయవాదుల విభాగంలో ఎస్. సత్యనారాయణ ను కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇల్లందు పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాసరావు తెలిపారు.

## డ్రగ్స్ మహమ్మారిని దగ్గరకు రానివ్వకుండి

**- ఇల్లెందు సిఐ తాటిపాముల సురేష్**

**- ఘనంగా ప్రైవేటు స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

ఇల్లెందుటౌన్, జులై 28, ప్రభాతవార్త:





నేడు రాష్ట్ర యువతరాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారుల్లో గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలని, నేటి విద్యార్థి లోకం వాటిని తమ దగ్గరకు రానీయకుండా జాగ్రత్త వహించాలని ఇల్లెందు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) తాటిపాముల సురేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ మూడో వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సాహితీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ గురించి వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభానికి సిఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను కనిపెంచి, అమితంగా ప్రేమించే తల్లి తండ్రులను బాధ పెట్టే పనులను విద్యార్థులు చేయవద్దని చెప్పారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా పెద్ద నేరం అవుతుందని అన్నారు. చెడుకు దూరంగా ఉండాలని, చెడు చూడొద్దు, చెడు మాట్లాడొద్దు, చెడు వినవద్దని జాతిపిత మహాత్మాగాంధీ అన్న మాటలను తూచా తప్పకుండా పాటించాలని విద్యార్థులను కోరారు. మంచి అంశాన్ని తీసుకుని వ్యాస రచన పోటీలను నిర్వహించిన ఇల్లెందు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఈ సందర్భంగా సిఐ సురేష్ అభినందనలు తెలియజేశారు. మంచి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తమ విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చిన సిఐ సురేష్ ను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జవహర్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటస్వామి, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, మాంటిస్సోరి హైస్కూల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్స్ యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మాస్టర్ మైండ్స్ హైస్కూల్ కరస్పాండెంట్ సర్వేశ్వరరావు, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాం చందర్, ప్రియదర్శిని హైస్కూల్ కరస్పాండెంట్ వి. మహేందర్, ఎం ఆర్ జి హైస్కూల్ కరస్పాండెంట్ ఒంగూరి శ్రీను, స్వాతి స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి..

**- జడ్పీ సీఈఓ దీక్ష రైన**

కొణిజర్ల జూలై 28 ప్రభాతవార్త:



గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిని దీక్ష రైన అన్నారు. సోమవారం స్థానిక కొనిజర్ల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు పలు సూచనలు చేసి, రిజిస్టర్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ సిబ్బంది, పిఆర్ సిబ్బంది అనుక్షణం రోగులకు అందుబాటులో ఉంటూ, ప్రతి రోజూ డోర్ టు డోర్ ఫీవర్ సర్వే తప్పనిసరిగా నిర్వహించాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు, గ్రామపంచాయతీ పరిధిలో నీటి నిల్వలు ఉన్న వాటిలో థీమాపాస్ , బ్రెక్స్ , ఆయిల్ బాల్స్ వెయ్యాలని ఆదేశించినారు. బురద రోడ్లు పై బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉపేంద్రయ్య, వైద్యురాలు శారద,వైద్య సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లి బాబు యాదవ్

**- పలిమెల రామ్మూర్తి చిత్రపటానికి నివాళులు**

కామేపల్లి,జూలై 28 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పలిమెల రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి దశదిన కర్మ కార్యక్రమంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రామ్మూర్తి చిత్రపటా నికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేసి,వారి కుటుంబాన్ని ఓదార్చి నేను న్నానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు,రేషన్ కార్డు తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుందని,ఇ లాంటి పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదని,గ్రామంలో అవి మంజూరు కాని వారు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకురావా లని,అర్హులని భావిస్తే తప్ప కుండా వారికి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక లలో గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుం టుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, గుండ్ల ఏసోబు,నూతగాని అబ్రహం, భూక్యా నాగేంద్ర బాబు,పాటిబండ్ల ప్రసాదు, పలిమెల రవి, పలిమెల వెంకయ్య,బాధవత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల, కళాశాలలో సీట్ల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ సమీపంలో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ -ఈఎం) భద్రాచలం నందు పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్నట్లువంటి సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్వో పి.లీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... ఇంటర్ ఎంపీసీ -34,ఇంటర్ బైపీసీ 02, 8వ తరగతి -12,7వ తరగతి 02,6వ తరగతికు 12 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలియజేశారు. కావున 29వ తేదీ నుంచి స్పాట్ అడ్మిషన్ కొరకు 9959104521 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

ఇల్లందు, అర్బన్, జులై 28, ప్రభాతవార్త :



అమాలి కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని (టియుసిఐ) ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీయుసిఐ రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా ఈరోజు గిరిజన కార్పొరేషన్ (జీసిసి)లో వీరేశం గోడం ఇంచార్జ్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హమాలి సెక్రటరీ బోల్ల సీతారాములు అధ్యక్షతన జరిగిన సభలో ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ హమాలీలకు ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో వ్యవసాయ మార్కెట్ రైస్ మిల్ సివిల్ సప్లై ఎఫ్ సీఐ ప్రభుత్వ ప్రైవేట్ గోదాం ఎయిర్ హౌస్ ఆర్టీసి ట్రాన్స్పోర్ట్ బజార్ (హమాలి) కార్మికులు వీరిని కొన్ని ప్రాంతాలలో జట్టు మూట కలాసి హమాలి దడవాయి లాంటి పేర్లతో పిలుస్తారు. వీరికి పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు రూపొందించక పోవడం కార్మికుల పైన పాలకవర్గాలకు ఎంత చిత్తశుద్ధి ఉన్న దో మనకు అర్థమవుతున్నది. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలలో వీరు ముందున్నారు తెలంగాణ రాష్ట్రం 2014 లో ఏర్పడింది ఆనాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి హమాలీ కార్మికుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు వద్దకు తీసుకువెళ్లిన నేటి వరకు ఏమాత్రం చట్టాలను చేయడంలో ప్రభుత్వాలు చొరవ చూపడం లేదు. గత ప్రభుత్వాల వెలుగులో నేటి రేవంత్ రెడ్డి సర్కారు కూడా నడుస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం అసంఘటితరంగా కార్మికుల సమస్యల అధ్యయనం కొరకు అమృతసేన్ కమిషన్ను నియమించింది ఈ కమిషన్ రిపోర్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2008లో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర కార్మికుల స్థితిగతులు పరిశీలించి రూల్స్ రూపొందించుకోవాలని సూచనలు చేసిన 17ఏళ్ళ గడుస్తున్నా వీరిపై కన్నెత్తి చూడకపోవడం బాధాకరమని అన్నారు. పొద్దంతా మూటలు మోసి పనిచేసిన పూట గడవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకొని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో పాటు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 282 జీవోను తెచ్చి పని గంటల మోపుతుందని దీని రద్దు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ పెన్షన్ కనీసం 9000 ఇవ్వాలని ఈ నెల 31న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జ జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారని ఈ పిలుపులో అధిక సంఖ్యలో హమాలీ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం,హమాలి ద్ద్వాయి బొల్లి రవి, మోటార్ సంపత్ శ్యామ్ భాజ్య శ్రీను రాజశేఖర్ రామ చంద్రు ఉపేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు






## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడిగా మోటపోతుల బాబురావు

**కొణిజర్ల జూలై 28 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని వైరా శాస్త్ర నగర్లో గల శబరి గార్డెన్ లో ఇటీవల టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ ఈనెల 24న జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుని జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమిస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తాను గత 23 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పని చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం బలోపేతం లో తమదైన పాత్ర పోషించి సంఘం కార్యక్రమాలలో



సభ్యత్వాలు గాని, మహాసభ కార్యక్రమం లో గాని తమదైన పాత్ర పోషించి జిల్లా మహాసభల జయప్రదంలో కన్వీనర్ గా వ్యవహరించి సంఘం యొక్క రాష్ట్ర జిల్లా నాయకత్వం యొక్కసహాయ సహకారాలతో ఈనాడు ఉపాధ్యక్షుడిగా అవకాశం రావడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. తమపై నమ్మకంతో ఇంతటి అవకాశాన్ని కల్పించినటువంటి అధినాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని చెప్పారు. రానున్న కాలంలో సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానని తమపై నమ్మకంతో ఎంతటి అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, టి యు డబ్లూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు లకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని బాబురావు చెప్పారు.

## విజయలో జెన్ ఏఐ టూల్స్ ప్రాజెక్ట్స్..

**కొణిజర్ల జూలై 28 ప్రభాతవార్త:**



విజయ ఇంజనీరింగ్ కళాశాల, మైస్పార్క్ అకాడమీతో ఒప్పందసౌజన్యంతో గత నెల రోజుల నుండి బి టెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు ఏఐ, జెన్ ఏఐ కోర్సు మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దీనిని విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులు నిజ జీవితంలో విద్యార్థులకు, సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఏడు రకాల రియల్ టైం ప్రాజెక్ట్స్ జెన్ ఏఐ టూల్స్ ఉపయోగించుకొని అభివృద్ధి చేయడం జరిగిందని సోమవారం విజయ ఇంజనీరింగ్ కళాశాలలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించినారు. కళాశాలలో . విద్యార్థులు చేసిన యాప్స్: ట్రావియో ట్రావెల్ మేనేజ్మెంట్ సిస్టం, కెరీర్ గురుకెరీర్ గైడెన్స్ సిస్టం, టాస్క్ బడ్డీటైం మేనేజ్మెంట్ సిస్టం, జన్విలెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం, స్టడీ ఐక్యూ లెర్నింగ్ మేక్స్ ఈజీ, నేక్స్ రా విజన్ కెరీర్ కోచ్, విజి టైం. టైం మేనేజ్మెంట్ సిస్టం లు అభివృద్ధి చేసినారు. ఇట్టి అప్లికేషన్స్ మీద విద్యార్థులు ప్రజెంటేషన్ ఇవ్వడం



జరిగింది. ఈ కార్యక్రమానికీ హర్ష సింగ్ సిటిఓ, స్పీడ్ ల్యాబ్స్, శ్రీమత ఫాతిమా ప్రాజెక్ట్స్ కి జడ్జిగా వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా హర్ష సింగ్ మట్లాడుతు విద్యార్థులందరూ టాప్ ఎమ్మెన్సి ఎస్ లో ఉద్యోగాలు పొందేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. అలాగే మై స్పార్క్ అకాడమీ సీఈవో శ్రీ కవిత ఎర్ర విద్యార్థులు ఇలాంటి ప్రాజెక్ట్స్ చేయడానికి చాలా కృషి చేశారని, పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిజ జీవితంలో విద్యార్థులకు సామాన్య ప్రజలకు ఉపయోగ పడే యాప్స్ చేయడం చాలా అభినందనీయమని చెప్పి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ఛైర్ పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్. డాక్టర్ శ్రీనివాస్ , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులుగా తేలే రాకేష్

### - రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో ఏకగ్రీవ ఎన్నిక

**కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**

ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ఖమ్మం జిల్లాకు చెందిన తేలే రాకేష్ హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు సోమవారం తెలిపారు. తేలే రాకేష్ ఖమ్మం నగరంలో ప్రగతిశీల యువజన సంఘం ఉద్యమ ప్రస్థానాన్ని 2014లో ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ 2016లో నగర కోశాధికారిగా, డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ, ఉద్యమ అవసరాల రీత్యా కామేపల్లి ప్రాంతానికి వెళ్లడం జరిగింది. తర్వాత 2021 లో జిల్లా కార్యదర్శిగా, 2022లో ఆర్మూర్ లో జరిగిన జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2023 అక్టోబర్లో జరిగిన రాష్ట్ర మహా సభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసి, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా జిక్కుల భరత్ రాష్ట్ర నాయకులుగా ప్రేమ్ సింగ్ లు



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం యువతను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యా యి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఉద్యోగాలు అందించి నిరుద్యోగం లేకుండా చేస్తామని ప్రకటన కేవలం నోటి మాటల కు ప్రకటనలకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదని తెలిపారు. తక్షణమే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని లేని పక్షంలో ప్రగతిశీల యువజన సంఘం నిరుద్యోగ సమస్య పరిష్కారానికై పోరాటాలు విస్తృతం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించ కుండా యువతను డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలకు అలవాటు చేసి వారి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తు న్నారన్నారు. తక్షణమే మత్తు పదార్థాల అరికట్టి మత్తు పదార్థాలు పంపిణీ చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశంలో యువత ప్రశ్నించే తత్వాన్ని పెంచడం కోసం పాలకవర్గాలు అనుసరిస్తున్న యువత వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు.

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడాలి

### - తహసీల్దార్ ,ఎంపీడీవో

**కొణిజర్ల జూలై 28 ప్రభాతవార్త:**



విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు మెరుగైన వసతి, సౌకర్యాలు అందేలా చూడాలని స్థానిక కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీఓ ఉపేంద్రయ్య పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. సోమవారం మండల



పరిధిలో లింగ గూడెం గ్రామంలో గల బాలిక ఆశ్రమ పాఠశాలను స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో లుస్థానిక మండల విద్యాశాఖ అధికారి అబ్రహంతో కలిసి ఆకస్మికంగా తనకి చేసినారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న విద్య బోధన, హాజరు శాతం, శుభ్రత, భోజనం, తదితరుల వసతుల వివరాలను స్థానిక, విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకొని, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మెరుగైన విద్యాబోధనతో పాటు వసతులు అంది, కల్పించేలా కృషి చేయాలని ప్రిన్సిపాల్, సిబ్బందిని కోరినారు. అనంతరం విద్యార్థులకు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## మాదిరి తరగతి విద్యాబోధనపై శిక్షణా

**దమ్మపేట, జూలై 28, ప్రభాతవార్త:**



జిల్లా పరిశీలన అధికారి అల్లూరి రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో కాంప్లెక్సల పరిధిలోని ఉపాధ్యాయులకు మాదిరి తరగతి విద్యాబోధనపై సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మాదిరి తరగతి విద్యాబోధన విద్యార్థులకు సులభంగా ఎలా బోధించాలి అనే అంశాల పైన, విద్యార్థుల ప్రగతి నమోదును పాఠశాల వారీగా చర్చించారు. అదే విధంగా తరగతిగది గదిలో విద్యాబోధన ఎలా చేయాలి అనే అంశాలపైన కూలంకషంగా చర్చించారు. గ్రంథాలయ పుస్తకాల్లో విద్యార్థులు ఎలా ఉపయోగించాలి అనే అంశాల పైన, ప్రశ్నాపత్రాల తయారీ బోధనోపకరణాలు రూపకల్పన చేయడంపై వివరించారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు 1వ తరగతి విద్యార్థులకు విద్యా ప్రవేశ, ఎఫ్ఎల్ఎంపై ప్రస్తావించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారిణి కె లక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు ఆర్ మారెమ్మ, టి ఉషారాణి, బి వెంకటేశ్వర రావు, మస్తాన్ అలీ, జగపతి, మల్కారం, ముష్టిబండ, గండుగులపల్లి, పట్వారిగూడెం, నాచారం పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ని వెంటనే నియమించాలి

### - ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్

**పినపాక ప్రభాత వార్త, జూలై 28:**



ప్రభుత్వ వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ వెంటనే నియమించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్ సంబంధిత ఉన్న అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జానంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ సంవత్సర కాలం క్రితం బదిలీ చేశారని, ఆ స్థానంలో వేరే వారిని వెంటనే నియమించలేదన్నారు. రోగాలు బారిన పడిన బాధితులకు పరీక్షలు చేసేవారు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చుట్టుపక్కల ఉన్నటువంటి పలు గ్రామాల ప్రజలు తీవ్ర విష జ్వరాల బారిన పడి పరీక్షలు చేసేవారు లేక బాధపడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులంతా పాల్గొనండి

### - ఏవో బి.తారా దేవి

**కామేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల పరిధి లోని కామేపల్లి, కొమ్మినేపల్లి, పాత లింగాల రైతు వేదికలలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి సోమవారం తెలిపారు. రైతులకు వాతావర ణ ఆధారిత సూచనలు ఈ కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు తెలియజేస్తారని తెలిపారు. రైతులు పాల్గొని అవగాహన ను పెంపొందించుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రజావాణిలో భూ భారతి దరఖాస్తులు అధికం

**తల్లాడ, జులై 28, ప్రభాతవార్త :**

తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భూ భారతికి సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకున్నారని తహశీల్దార్ వి. సురేష్ కుమార్ తెలిపారు. ప్రజావాణిలో భూ భారతికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని, సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను కూడా అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, ఏఓ ఎండి. తాజుద్దీన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు



పాల్గొన్నారు.

## ఆక్రమణలకు గురవుతుందని ఆదివాసి రైతు ఫిర్యాదు

**- అధికారులు మా భూమి సర్వే చేపించరా!**

**- ఫిర్యాదు చేసి మూడు నెలలు దాటిన పట్టించుకోరా**

**- ఆదివాసీ రైతు ఆవేదన**

**కారేపల్లి జూలై 28 ప్రభాతవార్త :**

మా స్వాధీనంలో ఉన్న సాగు భూమి ఆక్రమణలకు గురవుతుందని సింగరేణి మండలం రెవిన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోలేదని తెలుపుతూ అధికారులు మా భూమిని సర్వే చేపించి పరిష్కరించాలని పోలంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన రైతు ఈ సం చరణ్ కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ మా కుటుంబానికి చెందిన ఈ సం ప్రవీణ ఈ సం శివకుమార్ ఈ సం రమేష్ ఈ సం సావిత్రి ల పేరు మీద తలా రెండు ఎకరాలకు సంబంధించి ధరణి పట్టాదార్ పాస్ పుస్తకం లభించింది. అయితే మా



భూమి ప్రక్కనే ఉన్న వీరన్న అనే వ్యక్తి సుమారు రెండు ఎకరాలు ఆక్రమించే చుట్టూ పెన్సన్ వేశాడు ఈ విషయమై కారేపల్లి పోలీస్ స్టేషన్ తో పాటు ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. దీనికి సంబంధించి అధికారుల దగ్గరికి వెళ్లిన పట్టించుకోలేదన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన కారేపల్లి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మేము మా సమస్యను విన్నవించుకునేందుకు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఐ నరసింహారావు వివరణ కోరగా రెండు మూడు రోజుల్లో భూమికి సంబంధించి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా సర్వే చేపిస్తామని తెలిపినట్టు బాధితులు పేర్కొన్నారు.

## అధ్వానంగా మారిన డ్రైనేజీ సమస్య

**- కారేపల్లిలో పారిశుధ్యంపై కలెక్టర్కు ఫిర్యాదు**

**- మూడు రోజుల్లో పరిష్కరించి ఫోటోలు పంపాలి**

**- ఎంపీడీవోను ఆదేశించిన కలెక్టర్**



**కారేపల్లి జులై 28 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరుతూ కారేపల్లి కి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్కు కారేపల్లి లో వినతి పత్రం అందజేశారు డ్రైనేజీలలో. మురికి నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని వినతి పత్రంలో తెలిపారు. వాస్తవానికి జిల్లా పరిషత్ పాఠశాల ముందు భాగంలో ఏర్పాటుచేసిన డ్రైనేజీలలో మురికి నీరు వెళ్లకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఇదే పరిస్థితి బస్టాండ్ ఎదురు రహదారి మార్గంలో ఫారెస్ట్ ఆఫీసుకు విరుపక్కల డ్రైనేజీలు పూర్తిగా పూడికతో నిండిపోయాయి. ప్రధాన రహదారికి ఇరువైపుల గలఅనుసంధాన రోడ్ల వద్ద పైపులు వేసి మురుగు కాలువల నుండి నీరు సక్రమంగా వెళ్లేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు పైపులు వేయకపోవడం వలన గత మూడు సంవత్సరాల నుండి మురుగు కాలువల ద్వారా నీరు ప్రవహించకపోవడంతో పారిశుద్ధం లోపించి దోమల బెడద పెరిగిందని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్యను మూడు రోజుల్లో పరిష్కరించి తనకు ఫోటోలు పంపించాలని కలెక్టర్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ను ఆదేశించారు.

## మేలైన సస్యరక్షణ పద్ధతులతోనే అధిక దిగుబడులు..

**- డిఏవో పుల్లయ్య**



**కొణిజర్ల జూలై 28 ప్రభాతవార్త:**

వ్యవసాయ పంటల్లో అధిక దిగుబడులు సాదించాలంటే మేలైన సస్యరక్షణ పద్ధతులు అవలంబించాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలో చిన్నగోపతి గ్రామంలో పెసర, ప్రత్తి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్నటువంటి వర్షాల సీజన్ కారణంగా పెసర, ప్రత్తి పంటలలో అధిక దిగుబడులు సాధించాలంటే పాటించవలసిన మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వాటి వివరాలు తెలుపుతూ... గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా పత్తిలో ముంపు కి గురైన పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంటుందని,వాటికి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేక కార్బెండిజం 1 గ్రా. లీటర్ నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అనంతరం పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలని, వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా తో పాటు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 నుండి 40 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదళ్ళలో 710 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెనని, ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13045 లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని,నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ళను నివారించుటకు 3 గ్రా. కాపర్ఆక్సి క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని, ప్రస్తుతం పెసర పూత దశలో ఉండడంతో. ఈ దశలో కొరనోస్పొర ఆకు మచ్చ తెగులు పెసరలో ఆశించే అవకాశం ఉందని, ఇట్టి తెగులు తెగులు కనపడినట్లయితే పెసర ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమరంగు మచ్చలు ఏర్పడి అనుకూల వాతావరణ పరిస్థితులలో అంటే గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు పెద్ద మచ్చల చుట్టూ వలయాకారంగా ఏర్పడి ఆకులు ఎండి రాలిపోతాయి. కావున ఈ తెగులు 3035 రోజుల పంటను ఆశిస్తుంది . దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ 3 గ్రా లేదా మంకోజబ్ 2.5 గ్రా లీటరు నీటికి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి. దీనితో పాటుగా పెసరను పల్లాకు తెగులు ఆశించడం గమనించడం జరిగింది. ఎల్లోమోజయిక్ తెగులు : ఇది వైరస్ జాతి తెగులు . ఈ తెగులు తెల్లదోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు , కాయలు మిద పసుపు పచ్చ పొడలు ఏర్పడతాయి . తెల్లదోమ నివారణకు లీటరు నీటికి 1.6 మి.లి. మోనోక్రోటోఫాస్ లేక 2 మి.లి డైమితోఎట్ మందును పిచికారి చేసి కొంతవరకు నివారించవచ్చు. తెగులు సోకిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి. తెల్లదోమ ఉధృతిని వెంటనే అరికట్టేలా చర్యలు తీసుకొని అధిక దిగుబడులు సాదించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ఏఈఓ శ్రీనివాస్ రాజు, రైతులు సవాళ్ళ కృష్ణయ్య, వడ్డే వెంకటేశ్వర్లు, సవాళ్ళ సత్య నారాయణ తదితర రైతులు పాల్గున్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## గోపిశెట్టి వెంకటేశ్వర్లు ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**తల్లాడ, జులై 28, ప్రభాతవార్త:**



ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, జవ్వాజి నరసింహారావు, శీలం కోటారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకూబ్ పాషా ఉన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ కుమారుడు గుండెపోటుతో మృతి

**- తల్లాడలో విషాదం**

**తల్లాడ, జులై 28, ప్రభాతవార్త**



షెటిల్ ఆడుతూ గుండెపోటుతో మృతిచెందిన గుండ్ల రాకేష్ (23) మరణంతో తల్లాడలో విషాదం నెలకొంది. తల్లాడ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు రెండవ కుమారుడు అయిన రాకేష్ హైద్రాబాద్‌లోని ఓ కంపెనీలో పనిచేస్తూ ఆదివారం సెలవు కావడంతో నాగోలు స్టేడియంలో షెటిల్ ఆడుతుండగా గుండెపోటుకు గురి కాగా తోటి మిత్రులు గమనించి సిపిఆర్ చేసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు అవివాహితుడి కాగా వందల సంఖ్యలో మిత్రులు కడసారి చూపు కోసం తల్లాడకు చేరుకున్నారు. స్థానిక సిపిఎం కార్యాలయం నుండి మృతదేహాన్ని ప్రదర్శనగా తీసుకువచ్చి నినాదాలు చేశారు. చేతికొచ్చిన కుమారుడు గుండెపోటుతో మృతిచెందడంతో రాకేష్ తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. ఈ సందర్భంగా మృతదేహాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## హాయ్ స్పందన రెస్టారెంట్ ను ప్రారంభించిన.. ఎమ్మెల్యే..



సత్తుపల్లి జులై 28 ప్రభాతవార్త : సత్తుపల్లి పట్టణం లోని బస్టాండ్ ఇన్ గెట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన హాయ్ స్పందన రెస్టారెంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సోమవారం ప్రారంభించారు. ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన హాయ్ స్పందన రెస్టారెంట్ మంచి రుచికరమైన ఆహారాన్ని ప్రజలకి అందించి మంచి పేరు తెచ్చుకోవాలని యాజమాన్యం రాజును ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కోరారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహా రావు, చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకర్లపల్లిలో సిమెంట్ రోడ్లు నిర్మించండి...

### - బికేఎంయు నాయకుడు దండు



సత్తుపల్లి జూలై 28 ప్రభాతవార్త : సత్తుపల్లి మండల పరిధిలో కాకర్లపల్లి లో బోటు మీద కాలనీలో గత పది సంవత్సరాల క్రితం పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రోడ్లన్నీ బురదమయం అయి నడవడానికి కూడా ఇబ్బంది అవుతుందని బురదతో రోడ్లు నిండిపోయాయని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జోక్యం చేసుకొని సిమెంట్ రోడ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ సోమవారం విజ్ఞప్తి చేశారు. కాకర్లపల్లి గ్రామంలో బోటు మీద కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్లమీద బురదతో నిండి వర్షానికి కోతకు గురై టూ వీలర్స్ మనుషులు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని వాటిని వెంటనే సరిచేసి సింగరేణి ప్రభావిత ప్రాంతం అయినందున సింగరేణి నుండి నిధులు మంజూరు చేసి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేసిన మోసానికి అక్కడ ప్రజల బలైపోయారని దాని సరిదిద్ది సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బికేఎం జిల్లా కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి వీరయ్య స్థానికులు వెంకటేశ్వరరావు చంద్రం రాంబాబు ప్రసాదు రమణ వెంకటమ్మ పావని రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబాను పరామర్శించిన తుమ్మల



సత్తుపల్లి జూలై 28 ప్రభాతవార్త : సత్తుపల్లి పట్నంలోని రాజీవ్ నగర్ చెందిన సీనియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రెటరీ సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఖాదర్ బాబా మాతృమూర్తి వలియాన్ బి(97) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగందర్ సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల ఖాదర్ బాబా నివాసానికి చేరుకుని వలియాన్ బీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మల వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ప్రైవేట్ విద్యాసంస్థల జిల్లా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు షైబుద్దిన్, కందుల గురవయ్య, ప్రింట్ మీడియా డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగుల సామ్యూల్, షరీఫ్, దేవగిరి అక్కిరెడ్డి, చింతల వెంకటరెడ్డి, ఆంగోతు రామారావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులు రియాజుద్దీన్, ఉద్యోగ సంఘం నాయకులు షాకీర్, ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా సరియం నాగేశ్వరరావు



పెనుబల్లి, జులై 28, ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా సరియం నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం లో జరిగిన తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా ఏడవ మహాసభలో పెనుబల్లి మండల పరిధిలోని గట్టు గూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ నాగేశ్వరరావు, నాయకులు పొదిల భాస్కర్, సిపిఐ పెనుబల్లి మండల సమితి అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన పెనుబల్లి నుండి నాగేశ్వరరావు గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు .అదే విధంగా అనేక సంవత్సరాలుగా పోడు ఉద్యమ కేంద్రం గట్టు గూడెం నుండి స్థానిక గిరిజనులతో సిపిఐ, గిరిజన సమాఖ్యతో కలిసి అనేక ఉద్యమాలు నడిపి భూములకు హక్కులు సాధించడం ద్వారా వందలాది ఎకరాలు పంచిపెట్టిందని తెలిపారు. అలాంటి గ్రామం నుండి నాగేశ్వరరావు జిల్లా బాధ్యతల్లోకి వెళ్లడం అభినందనీయమని అదే విధంగా స్థానిక గిరిజనులు ఎదుర్కొంటున్నఅనేక సమస్యలపై ఉద్యమాలు గిరిజన సమాఖ్య నిర్మిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా లింగగూడెం, గట్టు గూడెం సిపిఐ గ్రామ శాఖలు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపాయి.

## షాప్ యజమానులు రోడ్డు మీద వ్యాపారాలు చేయకూడదు



పెనుబల్లి, జులై 28, ప్రభాతవార్త: వియం బంజరు గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగూడెం రోడ్డు నందు తో పాటు తిరువూరు రోడ్డు నందు షాపు యజమానులు రోడ్డుపై వచ్చి వ్యాపారాలు చేస్తున్నారని ఎంపీడీవోకు ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదు పరిష్కారం కొరకు సోమవారం ఎంపీడీవో అన్నపూర్ణ, పంచాయతీ సెక్రెటరీ శిరీష, ఏఎస్ఐ సత్యనారాయణ, చెన్నారావు సందర్శించి షాపు యజమానులకు రోడ్డు మీదకి వ్యాపారాలు చేయవద్దని, మేము నిర్ణయించిన పరిస్థితి దాటి ఎవరు వచ్చినా కూడా వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అన్నపూర్ణమ్మ తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి, క్యాంటీన్ నుండి వాటర్ బయటికి వెళ్ళటం లేదని ఎంపీడీవోకి ఫిర్యాదు చేయగా వాటిని కూడా పరిశీలించడం జరిగింది. ఆర్టీసీ షాప్ యజమానులు డ్రైనేజీ ఓపెన్ చేసి శుభ్రం చేయవలసి ఉన్నదని అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు పూడిక తీత పనులను చేయవలసి ఉన్నది. ఇది ఆర్టీసీ గ్రామపంచాయతీ సంయుక్తంగా చేపట్టవలసి ఉన్నది. దీని దృష్టిలో పెట్టుకొని ఎంపీడీవో సమస్యలకు లేకుండా చూడాలని సెక్రెటరీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు, ఏఎస్ఐ సత్యనారాయణ, చెన్నారావు, ఆర్టీసీ కంట్రోలర్, షాపు యజమానులు, వ్యాపారులు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ నీలాద్రిశ్వర స్వామివారికి పంచామృతాలతో అభిషేకం



పెనుబల్లి, జులై 28, ప్రభాతవార్త: పెనుబల్లి మండలంలో గల శ్రీ నీలాద్రిశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నీలాద్రి విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం శ్రావణ శుద్ధ చవితి తిథి సందర్భంగా భక్తులు కోనేటిలో స్నానం చేసి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని, అమ్మవారి దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజని కుమారి తెలిపారు.




## కల్లూరుకు సబ్ కలెక్టర్ హోదా

### - బాధ్యతలు చేపట్టిన అజయ్ యాదవ్



కల్లూరు, జులై 28, ప్రభాతవార్త: కల్లూరుకు సబ్ కలెక్టర్ హోదాలో అజయ్ యాదవ్ బాధ్యతలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు కల్లూరు గ్రేడ్ వన్ గా రావడంతో రాష్ట్ర ప్రభుత్వం కల్లూరు కు సబ్ కలెక్టర్ హోదాను కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడం పట్ల సోమవారం కార్యాలయంలో అజయ్ యాదవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రిలీవ్ అయిన ఆర్డీవో రాజేంద్ర, సిబ్బంది ఆయనకు మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రజలకు కార్యాలయ పని సమయంలో అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిలీవ్ అయినా రాజేంద్ర కు కార్యాలయ సిబ్బంది వీడ్కోలు పలికారు. ఆయన గత రెండు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం పట్ల ఆయన ను ప్రజలు అభినందిస్తూ వారి మన్ననలను పొందారు. 2016లో రెవెన్యూడివిజన్ కేంద్రముగా ఏర్పడింది అప్పటినుంచి ఇప్పటివరకు 12 మంది ఆర్డీవోలు ఈ కార్యాలయంలో పనిచేసి ఆరు మండలాలు పరిధిలో సేవలను అందించారు. అనంతరం అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు రావడంతో గ్రేడ్ వన్ సేవలందించేందుకు సబ్ కలెక్టర్ హోదా కలిగింది. దీంతో ఆరు మండలాల పరిధిలోని ప్రజలకు సేవలందించేందుకు సబ్ కలెక్టర్ అందుబాటులోకి వచ్చారు. డివిజన్ పరిధిలో 2020 నుంచి 23 వరకు, సూర్యనారాయణ 184 24 నుంచి నేటి వరకు వీరు డివిజన్లో అధికంగా సేవలందించి ప్రజల మన్ననలను పొందారు.

## అన్వేష్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా స్కూల్ పిల్లలకు అన్నదానం

### - తనయుని ఆత్మశాంతి కోసం తల్లిదండ్రుల తాపత్రయం



కల్లూరు, జులై 28, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి రజిని దంపతుల ముద్దుల కుమారుడు సాయి అన్వేష్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా పేరువంచ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకి, ఆశ వర్కర్స్ కి, కొంతమంది గ్రామ ప్రజలకి, బంధువులకి వారి కుమారుడిని స్మరించుకుంటూ, వారి ఆత్మకు శాంతి జరగాలని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమాజం నాకు ఏమి ఇచ్చింది కాదు నేను సమాజానికి ఏమి ఇచ్చాను అనే దృడమైన సంకల్పం తో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ని ఆదర్శంగా తీసుకుంటు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కీసర మోహన్ రెడ్డి, కీసర మధు సుధన్ రెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి, పరిమి భరత్, జీవన్ రెడ్డి, వణుకురు ప్రభాకర్ రెడ్డి, బుజ్జి రెడ్డి, కృష్ణరెడ్డి, లక్ష్మరెడ్డి, పాశం శ్రీను, కోట బన్నీ, కొండపల్లి మురళి, ఉబ్బన అశోక్, సన్నీ, దొడ్డి యేసు రెడ్డి, ఆవుల రవితేజ, మెంతుల యతీష్, వేంకట చారీ, భద్రం, గుబ్బ మురళి, స్కూల్ , ప్రధాన ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ..

- గుడిసెలు ఏర్పాటుకు సిద్ధం
- రెవెన్యూ, పోలీసులు రంగ ప్రవేశం
- గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు
- గుడిసెలు తొలగిస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని

బాధితుల హెచ్చరిక

నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త :



ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు ఏర్పాటు చేయడంతో అధికారులు తొలగించే



క్రమంలో గ్రామంలో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కట్టుకొమ్ముతండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో సోమవారం కొంత మంది గుడిసెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలముకు చేరుకొని అడ్డుకున్నారు. ఈ క్రమంలో అరుపులు కేకలతో ఆందోళనకారులు అడ్డు తగిలారు. దీంతో గ్రామంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గుడిసెలు తొలగిస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని బాధితులు హెచ్చరించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. గతంలో బి. వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి పట్టాను అందించారని బాధితులు తెలిపారు. కానీ ఆస్థలమును అంగన్వాడి కేంద్రంతో పాటు పంచాయతీ భవనంకు కేటాయించాలని అధికారులు చెప్పారు. దాదాపు మూడు గంటల పాటు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులతో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవికుమార్ చర్చలు జరిపారు. తాత్కాలికంగా గుడిసెలు ఏర్పాటును నిలిపివేయాలని రవికుమార్ సూచించడంతో ఆందోళనాకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిపిఐ సిద్ధమే: దండి




కొణిజర్ల జూలై 28 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోరుకు సిపిఐ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేశ్ తెలిపారు. సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలోని "దొండపాటి వెంకయ్య భవన్ " లో కామ్రేడ్ వెంపటి పరశురాములు అద్యక్షతన జరిగిన సిపిఐ మండల సమితి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పార్టీ శ్రేణులు అహర్నిశలు కష్టపడటం కోసం సిద్ధంగా ఉన్నారని , ఉన్నామని చెప్పారు. కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నారని, వారి పని అయిపోయింది అని అన్నవారికి గత అసెంబ్లీ ఎన్నికల్ల ఫలితాలే నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీ ని గద్దె ఎక్కించటంలో సిపిఐ ఘనణీయమైన పాత్ర పోషించిదని గుర్తు చేశారు. అదే సందర్భంలో ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో , పరిష్కరించడంలో విపలమైతే అ పార్టీలను ఎండగడతామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. మిత్రపక్షంగా ఉన్న కాని ప్రజా సమస్యలపై రాజీ పడబోమని , క్షేత్ర స్థాయిలో నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడ ఇళ్లు లేని నిరుపేదలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కొంతమంది ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలు అవకతవకలకు పాల్పడుతు న్నారని , ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం శాసన సభ్యులకు కూడ అప్రతిష్టను తీసుకోస్తున్నారని చెప్పారు. వెంటనే శాసన సభ్యులు జోక్యం చేసుకొని అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. పార్టీ విస్తరణకు , అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్.జమ్ముల జితేంద్రరెడ్డి, మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు బంధు , రైతు ఋణ మాఫీ అరకొరగా చేసి రైతులను మోసం చేసారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొందిన తరువాత వారికి ఇవ్వాల్సిన డబ్బులు కూడ ఇవ్వలేక పోతున్నారని , ఉద్యోగులు దాచుకొన్న నగదును కూడ వారి అవసరాలకు ఇవ్వకపోవటంతొ ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రా బాబు, దొండపాటి రమేష్ , సహాయ కార్యదర్శులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ రమేష్, మణిగ కోటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాపగంటి సుదర్శన్, సీనియర్ నాయకులు శిజు రావు పాల్గొన్నారు.బు, దొండపాటి రమేష్ , సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, సహాయ కార్యదర్శులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ రమేష్, మణిగ కోటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు .పాపగంటి సుదర్శన్, సీనియర్ నాయకులు శిజు రావు, వేములకొండ రమేష్, గుణగంటి సరోజని తదితరులు పాల్గొన్నారు.

# డీలర్‌లు ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, మండల ఏవో

ఎం.రాధ హెచ్చరిక

నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త :

ప్రైవేట్ డీలర్ లు ఎరువులు అధిక ధరలకు విక్రయించిన, ఎరువులు కృత్రిమ కొరత సృష్టించన కఠిన చర్యలు చేపడతామని నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్, మండల ఏవో ఎం. రాధ హెచ్చరించారు. సోమవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల లోని ఎరువుల దుకాణాలను, పలు సొసైటీలను వారు ఆకస్మికంగా తనిఖీ చేసారు. సొసైటీలలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్కులు,



ఇన్ వాయిస్ లను వారు పరిశీలించారు. స్టాక్ బోర్డు తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని, అన్ని కంపెనీలకు సంబంధించిన ఓ ఫారంలను ఇంక్లూడ్ చేసుకోవాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యనియంత్రించండి..

- కమిషనర్ను ఆదేశించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి జులై 28 ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణం లో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుంది. వర్తక వాణిజ్య వ్యాపార రంగాల్లో పట్టణం దిన దినాభివృద్ధి చెందటంతో పాటు ట్రాఫిక్ సమస్య కూడా అదే స్థాయిలో పెరుగుతుంది. పట్టణంలోని బస్టాండ్ ఇన్ గేట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన హాయ్ స్పందన రెస్టారెంట్ ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించగా అక్కడే ఉన్న ప్రజలు,షాపుల యజమాను లు, వాహనదారులు,సత్తుపల్లి బస్టాండ్ ఇన్ గేటు వద్ద జరుగుతున్న ప్రమాదాలు ట్రాఫిక్ సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.సత్తుపల్లి బస్టాండ్ ఇన్ గేట్ ప్రాంగణం నుండి ట్రాఫిక్ సిగ్నల్ వరకు గల ట్రాఫిక్ ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ కె నరసింహాతో వెంటనే చరవాణి




ద్వారా మాట్లాడి వాహన ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ కాకుండ తగు చర్యలు, తక్షణం చేపట్టాలి అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశించారు. సత్తుపల్లి లో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరక్కుండా స్వయంగా సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యేకి పట్టణ ప్రజలు వాహనదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శేషమ్మ దశ దీన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి జూలై 28 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నరుకుల్లా అప్పారావు అమ్మమ్మ మోరంపూడి శేషమ్మ దశ దిన కర్మలు స్వగ్రామమైన సిద్ధారంలో సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై శేషమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబీకు లైన మోరంపూడి శివరామకృష్ణ (హరిబాబు) నరుకుల్ల అప్పారావు లను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ తోట సుజాల రాణి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు



చల్లగుల్ల నరసింహా రావు,చల్లగుల్ల కృష్ణయ్య, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సిద్దారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పత్తి మధ్య మునగ నాటండి

**- రైతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య సూచనలు. ..**




**కొత్తగూడెం, జూలై 28 – ప్రభాతవార్త:** పత్తి పంట మధ్య మునగ సాగు చేయడం ద్వారా లాభాలను రెట్టింపు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ రైతులకు సూచించారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ కొన్ని ముఖ్యమైన సూచనలు మరియు సలహాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో రైతులు శ్రమించి మంచి పంటలు పండించుకుంటూ వ్యవసాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు అన్నారు. అయితే ఇంకా కొన్ని అవకాశాలను రైతులు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ముఖ్యంగా మునగ సాగు గురించి గత సంవత్సరంలో మేము చేసిన అవగాహన కార్యక్రమాల వల్ల జిల్లాలో దాదాపు 100 ఎకరాల్లో మునగ సాగు జరిగింది. అలాగే, పత్తితో పాటు మునగను అంతరపంటగా వేసిన రైతుల సంఖ్య కూడా 300 ఎకరాలకు చేరుకుంది. అయినప్పటికీ ఈ పంటలో ఇంకా విస్తృతంగా అవకాశాలున్నాయి అన్నారు. ప్రస్తుతం రైతులు నాటిన పత్తి జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో పంట తీసుకునే దశకు చేరుతుంది. ఇదే సమయాన్ని ఉపయోగించుకుని ఇప్పటి నుంచే మునగ మొక్కల తయారీకి సిద్ధం కావాలని రైతులకు కలెక్టర్ సూచించారు.


ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు విత్తనాలు, ప్లాస్టిక్ బ్యాగులు పొందవచ్చు. ఇంటి వద్దే మట్టి, ఎరువుతో కలిపి వీటిలో విత్తనాలు నాటి రెండు మూడు నెలల్లో మంచి మొక్కలు తయారు చేయవచ్చు అని అన్నారు . ఆ మొక్కలను సెప్టెంబరు నాటికి వర్షాలు తగ్గిన అనంతరం పత్తి పొలాల మధ్యలో నాటితే అది పంటగా మేలుచేస్తుంది. ఇది మనకు ఇప్పటికే టేకులపల్లి ప్రాంతంలో హైజా అనే ఆదివాసి ఆదర్శ రైతుల ద్వారా చూపబడిన సాఫల్యమైన పద్ధతి అని తెలిపారు. మునగ సాగు ద్వారా రైతులు ఆదాయం మరియు ఉపాధి రెండింటినీ సాధించవచ్చు. ఉదాహరణకు వెయ్యి చెట్లు నాటి ప్రతి చెట్టుకు కనీసం 100 కాయలు కాసినా, ఒక్కొక్క కాయకు రూ. 2 రేటు వచ్చినా దాదాపుగా రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతేకాకుండా ఆకులు కూడా మార్కెట్లోకి అమ్మితే కిలోకు రూ. 10 వరకు రేటు దొరుకుతుంది. మార్కెటింగ్ లో ఎలాంటి సమస్యలూ ఉండవు. ఇప్పటికే మన జిల్లాలో మునగ సాగు చేస్తున్న రైతులు మార్కెటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇతర ఉపాధి అవకాశాల విషయానికొస్తే, మునగ చెట్లకు ఆధారంగా తుమ్మ చెట్లు లేదా వేరే కర్రలను మునగ మొక్కలకు ఆధారంగా గుంతలు తీసి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 19,000 వరకు లాభం పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ పొలంలో పనిచేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు. డ్రోన్ స్ప్రే వాడటం ద్వారా మందుల పిచికారీ, యూరియా స్ప్రే లాంటి పనులు సులభంగా చేయవచ్చు. యూరియా బస్తాల కోసం పోటీ చేయాల్సిన అవసరం లేకుండా నానో యూరియా వాడితే మొక్కలకు నేరుగా అవసరమైన పోషకాలు అందుతాయి.

అలాగే బోర్ వెల్ పక్కన ఒక కుంట లో ఫామ్ పాండ్ తవ్వించుకోవడం ద్వారా మంచి భూగర్భ జలాలు అభివృద్ధి పరుచుకోవటంతో పాటు భవిష్యత్ తరాలకు నీరు అందించవచ్చు. ఈ ఫామ్ పాండ్ ను కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చన్నారు. వరిగడ్డి ని వాడుకుంటూ పుట్టగొడుగు సాగు చేపట్టి మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. చేపల పెంపకం కోసం ఎకరాలు తవ్వవలసిన అవసరం లేకుండా ఒకే కుంటలో తక్కువ ఖర్చుతో చేపల పెంపకం చేపట్టి పది రెట్ల ఆదాయం పొందే అవకాశాలున్నాయి. మొక్కజొన్న పండించే రైతులు నీటి సౌకర్యం ఉంటే ఆయిల్ ఫామ్ సాగు చెప్పు చేపట్టాలని దానితో అత్యధిక లాభాలు పొందటంతో పాటుగా ప్రభుత్వం అనేక రకాల సబ్సిడీలను అందిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వెదురు సాగుపై కూడా రైతులు దృష్టి పెట్టాలి అని కలెక్టర్ సూచించారు . ఒక ఎకరాలో సుమారు 160 మొక్కలు నాటి మూడు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. మధ్యలో అంతరపంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. దీనిలో అంతర్ పంటగా అదనంగా చెట్లు నాటితే మేతకు కూడా ఉపయుక్తంగా ఉంటాయి అన్నారు.

మన జిల్లాలో దాదాపు 2.5 లక్షల మేకలు ఉన్న నేపథ్యంలో మేత అవసరాన్ని తీర్చేందుకు ఇది చక్కటి పరిష్కారం. మేక పాల ఉత్పత్తి ఆధారంగా లెక్కిస్తే ఉన్నదాంట్లో పది శాతం మేక పావు లీటర్ పాలను ఇచ్చిన కూడా ఈ రంగం నుండి సంవత్సరానికి రూ. 1012 కోట్లు వరకు ఆదాయం పొందడం సాధ్యం అవుతుందన్నారు. పట్టు సెరికల్చర్ పై ఆదివాసీ రైతులు దృష్టి పెట్టాలి. ఇందులో 90 సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం పొందగలిగే ఈ రంగాన్ని ప్రారంభించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు వేయాలి అన్నారు. త్వరలోనే మేము ఈ అన్ని అవకాశాలపై ప్రత్యేకంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నాము. అధికారుల పేర్లు, సమాచారం, మరియు ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తాము కలెక్టర్ తెలిపారు.

రైతులందరూ సెప్టెంబర్ నాటికి మునగ సాగు, వెదురు సాగు, చేపల పెంపకం, పుట్టగొడుగులు, సెరికల్చర్ వంటి విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించి, అనుసరించాలి. ఇది రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఉపాధిని పెంచే మార్గం కూడా అవుతుంది. మన గ్రామాల్లో అభివృద్ధి దిశగా తీసుకునే కీలక అడుగు ఇదే అవుతుంది కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో సమీక్ష



**కొత్తగూడెం, జూలై 28 – ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. జయలక్ష్మీ అధ్యక్షతన సోమవారం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ రవిబాబు, అలాగే ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్సిలు), ఆప్తాల్మిక్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంటిశుక్లం ఉన్న రోగులను గుర్తించి శస్త్రచికిత్స చికిత్స కోసం సిద్ధం చేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అన్ని ఆప్తాల్మిక్ అధికారులను స్క్రీనింగ్ శిబిరాలను చురుకుగా నిర్వహించాలని , కంటిశుక్లం రోగులను సకాలంలో గుర్తించేలా చూడాలని ఆమె ఆదేశించారు. డి.ఎం హెచ్.ఓ కంటిశుక్లం శస్త్రచికిత్సల కోసం జిల్లా లక్ష్యం 12,219 అని హైలైట్ చేశారు. దీనిని సాధించడానికి, సంబంధిత విభాగాలన్నీ వివరణాత్మక సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ ముకుందేశ్వర్ రావు, డాక్టర్ రాంప్రసాద్, చర్చలలో చురుకుగా పాల్గొన్న ఇతర నేత్ర వైద్యులు కూడా పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టరన వేణుగోపాల్**

**కొత్తగూడెం, జూలై 28 – ప్రభాతవార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.**

– టేకులపల్లి మండలానికి చెందిన వాంకుడోత్ అశోక్ తాను బిఎస్సి అగ్రికల్చర్ పూర్తి చేసి ఉన్నానని జిల్లాలోని ఏటీఎంఏ ( అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) నందు ఔట్సోర్సింగ్ పరిధిలో ఒక పోస్టుని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

– జూలూరుపాడు మండలం సాయిరాం తండా కు చెందిన గుగులోతు వీరు తన కుటుంబ సభ్యులతో కలిసి తాటాకు ఇంటిలో నివాసం ఉంటున్నానని తేదీ. 26/2/2025 న కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా తన ఇల్లు పూర్తిగా దగ్ధమై పిల్లల సర్టిఫికెట్స్, భూమి కాగితాలు, నగదు అన్ని దగ్గం అయ్యాయని తాము నివసించడానికి నివాసం లేక ఇబ్బంది పడుతున్నామని డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం హౌసింగ్ పీడీ అధికారి గారికి ఎండార్స్ చేశారు.

– ఇల్లందుకు చెందిన పోకల రాధ తన తల్లి పోకల కోటమ్మ, గతంలో తల్లి పేరు మీద గృహపట్టా మంజూరయ్యిందని, (పట్టా నంబర్: 211). ప్రస్తుతం తన తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా, ఒంటరిగా ఉన్న తనను వారసురాలిగా గుర్తించి, వారసత్వ చట్ట ప్రకారం తమ ఇంటికి సంబంధించి గృహ పట్టాను తన పేరుపై మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, తగిన చర్యలు నిమిత్తం ఇల్లందు తహసీల్దార్‌కు ఎండార్స్ చేయబడింది.

– మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉన్నదని దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతున్నదని తనకు వ్యవసాయమే జీవనాధారమని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం మణుగూరు తాసిల్దారు కు ఎండార్స్ చేశారు.

– జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన గడిగ వెంకటేశ్వర్లు తన కుమారుడు గడిగ జస్వంత్ ఎనిమిదో తరగతి చదువుటకు చుంచుపల్లి బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు సీటు ఇప్పించగలరని ఒకవేళ చుంచుపల్లి నందు సీటు రాలేనిచో మరి ఎక్కడైనా సీటు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.